

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 30 | నవంబర్ | 2025 | పేజీలు : 19




# ఆమే నిర్ణేత!

## పంచాయతీ ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం

### అభ్యర్థుల ఎంపిక, పోలింగ్ లో అతివల పై పార్టీల దృష్టి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 29, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపోటములు నిర్ణయించే శక్తిగా మహిళలు నిలవనున్నారు. సర్పంచ్ ఎన్ని కల్లో ప్రతి ఓటు కీలకం. ఒకటి రెండు ఓట్ల తోనే ఫలితాలు తారుమారవుతాయి. దీంతో ప్రతి ఓటు ను ఒడిసి పట్టుకునేందుకు అభ్యర్థులు అన్ని రకాల ప్రయత్నాలు ప్రారంభించారు. ఈనేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అతివల హవా నడుస్తుంది. హోరా హోరిగా సాగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో మహిళల ఓట్లు కీలకంగా మారా యి. దాదాపుగా అన్ని

మిగతా 2లో..

# వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డి
- వరంగల్ రైల్వే స్టేషన్ ను పరిశీలించిన మంత్రి
- భద్రకాళి,వెయ్యి స్థంబాల ఆలయం లో ప్రత్యేక పూజలు
- హరిత కాకతీయ హోటల్ లో వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం
- రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను పరిశీలించిన మంత్రి





హన్మకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ తర్వాత అతి పెద్ద రెండవ నగర మైన వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం నగరంలో వివిధ

మిగతా 2లో..

# చంద్రు తండ,రామోజీ కుమ్మరి గూడెం తండా లు ఏకగ్రీవం

## గ్రామపంచాయతీలు ఏకగ్రీవం ప్రజాస్వామ్యానికి చిరునామా

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



5 లో

# తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్

- శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి
- కేసీఆర్ పోరాటం వల్లనే తెలంగాణ వచ్చింది
- రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు
- 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్




హనుమకొండ, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ అని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శనివారం ఉద్యమ నేత కేసీఆర్ 2009 ఆమరణ దీక్షను పురస్కరించుకొని, హనుమకొండ లోని నక్కలగుట్ట వద్ద ఉన్న కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి, నివాళులు అర్పించారు

మిగతా 6లో..

# వరంగల్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమాల్లో పాల్గొనడానికి మంత్రి వందేభారత్ రైలు లో హైదరాబాద్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకొని ఆధునీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం భద్రకాళి, వేయిస్తంభాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి అమ్మ వారి శేష వస్త్రాన్ని ,ప్రసాదాన్ని అందజేశారు. వేయిస్తంభాల ఆలయ ఆవరణ లో గల కళ్యాణ మండపం పనుల పురోగతిని ఆర్కియాలజీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హరిత కాకతీయ హోటల్ కు చేరుకొని పోలీసు వారి గౌరవ వందనాన్ని స్వీకరించి కాన్ఫరెన్స్ హాల్ లో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ,జీ డబ్ల్యూ ఎం సి ,ఆర్కియాలజీ,స్మార్ట్ సిటీ తదితర అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. హన్మకొండ జిల్లా పరిధి లో గల అయోధ్యపురం లో గల రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ ఎం యు) ను మంత్రి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. అనంతరం హరిత కాకతీయ హోటల్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మంత్రి పాల్గొని కేంద్ర ప్రభుత్వం నగరం లో చేపట్టిన చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి పనులను గురించి తెలిపారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూవరంగల్ నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను సమీక్షించేందుకు ఇక్కడికి వచ్చాను. దేశవ్యాప్తంగా కేంద్రం అభివృద్ధి చేస్తున్న 40 రైల్వే స్టేషన్లలో మొదటగా వరంగల్ రైల్వే స్టేషన్ పూర్తయిందని తెలిపారు. అభివృద్ధి పనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి, అనేక విషయాలు తెసుకున్నాను. అమృత్, హృదయ్, హెరిటేజ్ సిటీ పథకాల కింద జరుగుతున్న పనులను సమీక్షించినట్లు తెలిపారు. 7 మెగా టెక్స్ టైల్ పార్కుల్లో ఒకటైన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పనుల గురించి కూడా సమీక్షించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే భూసేకరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.30 కోట్లు అందజేశామని మరో రూ.30 కోట్లు త్వరలోనే కేటాయిస్తామన్నారు. మొత్తం రూ.200 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఈ మెగా టెక్స్ టైల్ పార్కు నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పార్కు ద్వారా రూ.1,700 కోట్ల పెట్టుబడులు వస్తాయని, 12,500 మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ఎవర్ టాప్ టెక్స్ అనే కొరియా కంపెనీ రూ.1100 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నదని , 11 వేల మందికి ఉపాధి కల్పిస్తామని ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని ఆహ్వానించి పార్కు భూమిపూజ చేయించాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు విషయంలో 696 ఎకరాల భూమి ఎయిర్ పోర్టు అధికారుల వద్ద ఉందని, ఇప్పటికే ఈ ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి క్లియరెన్స్ వచ్చిందన్నారు. 2021లో నాటి పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వరంగల్ వచ్చి, నాటి సీఎం కేసీఆర్ కు మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణానికి ముందుకు రావాలని లేఖ ద్వారా కోరారు. ఇదే విషయంలో సహకరించాలని 2022 జూలై, 2023 ఫిబ్రవరిలో నేను స్వయంగా కేసీఆర్ కు లేఖ రాశాను. అయితే ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పుడు 280 ఎకరాల భూమి సేకరించేందుకు ముందుకు వచ్చింది. భూసేకరణ త్వరగా ఎయిర్ పోర్టు అథారిటీకి అందజేస్తే త్వరగా నిర్మాణం ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. కాజీపేటలోని రైల్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ త్వరగా నిర్మాణం పూర్తి



చేయాలని ఎప్పటికప్పుడు రైల్వే అధికారులను ఆదేశిస్తున్నాను. అక్రమ కట్టడాల గురించి జిల్లా కలెక్టర్ కు ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లేఖలు రాస్తున్నా కూడా ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని పేర్కొన్నారు. దీనిపై సీఎం, సీఎస్ కు లేఖ రాస్తానన్నారు. అమృత్ పథకం ద్వారా వరంగల్ నగరాభివృద్ధికి విడుదల చేసిన నిధులను వినియోగించుకుని పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అర్బన్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కింద రూ.412 కోట్లు, హృదయ్ పథకం కింద ఘన్ పూర్ దేవాలయం, పద్మాక్షి దేవాలయం, కాజీపేట దర్గా, పురాతన కట్టడాల అభివృద్ధి పనుల కోసం విడుదల చేసిన నిధులను వాడుకోవాలని సూచించాను. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సీసీ ఐ అధికారులను ఆదేశించారు. 2024-25లో 41 లక్షల బేళ్ల పత్తిని తెలంగాణలో కేంద్రం కొనుగోలు చేసిందని, గతేడాది 110 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఇప్పుడు 123 కేంద్రాలకు పెంచి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు. తేమ సమస్య కూడా పరిష్కారమైంది. 2014 వరకు ఇప్పటివరకు కేంద్రం సుమారు రూ.60 వేల కోట్ల ఎమ్మెస్పీ చెల్లించి కొనుగోళ్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. రేషన్ సన్న బియ్యం పంపిణీలో ఎక్కువ భాగం కేంద్ర ప్రభుత్వ



నిధులే ఉన్నాయన్నారు. రూ.1.20 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఖర్చు చేసింది. వరంగల్-మంచిర్యాల 4 లేన్ల హైవే, కరీంనగర్-వరంగల్ హైవే పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ రోడ్ల నిర్మాణానికి రూ.2400 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. వరంగల్ రింగ్ రోడ్డు పనులపై కూడా సమీక్ష చేపట్టాను. ఇప్పటికే 50 శాతం నిర్మాణం పూర్తయింది. మిగిలిన నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రచించాలని అధికారులకు సూచించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందన్నారు. వరంగల్ నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో కేంద్రప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలను సమీక్షించేందుకు ఇక్కడికి వచ్చాను. దేశవ్యాప్తంగా కేంద్రం అభివృద్ధి చేస్తున్న 40 రైల్వే స్టేషన్లలో మొదటగా వరంగల్ రైల్వే స్టేషన్ పూర్తయింది. అభివృద్ధి పనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి, అనేక విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. అమృత్, హృదయ్, హెరిటేజ్ సిటీ పథకాల కింద జరుగుతున్న పనులను సమీక్షించారు. కార్యక్రమం లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్ లు గుజ్జుల వసంత చాడ స్వాతి, రావుల కోమల కిషన్ డి ఆర్ ఓ విజయలక్ష్మి, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ, వరంగల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, సంతోష్ రెడ్డి, రావు పద్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు ,మాజీ ఏం పి.సీతారాం నాయక్ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ,కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు ఆర్కియాలజీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.











## ఆమే నిర్ణేత !

మొదటి పేజీ తరువాయి..

గ్రామ పంచాయతీల్లో వీరిఓటే కీలకంగా మారడంతో అన్ని పార్టీల అభ్యర్థులు ఆమె ఆశీస్సుల పై దృష్టి పెడుతున్నారు. వారిని ప్రసన్నం చేసుకునేలా తమకే ఓటేయాలని విజ్ఞప్తి చేస్తూ మహిళా లోకాన్ని కోరుతున్నారు. దీంతో పోటీకి సిద్ధమైన అభ్యర్థులు అతివల ఓట్లు రాబట్టుకోవడం పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

**మహిళా ఓటర్లే కీలకం...**

పోటీ దారుల విజయావకాశాన్ని మార్చగలిగేలా సత్తా మహిళా ఓటర్లకు ఉండటంతో వారిని ఆకట్టుకునేందుకు బహుమతులు పంపిణీ చేసేందుకు ఆశావహులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి .12 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలో వారి ఓట్లే కీలకంగా మారాయి. ఇందిరమ్మ చీరల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి తదితర మహిళ సంబంధిత పథకాలతో తమకే అతివలు పట్టం కడుతారని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తుండగా , చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేసిన విషయాన్ని మహిళలకు తెలిపి వారిని ఆకట్టుకునేందుకు బిజేపి, మహిళల సంక్షేమం కోసం కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మీ తదితర పథకాలను అమలు చేయటం ద్వారా మహిళలకు పెద్ద పీట వేశామని బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేస్తూ ప్రచారానికి సిద్ధమయ్యారు. దీంతో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు యత్నాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు.

# శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర 2026 కోసం వైద్య ప్రణాళిక



## డిసెంబర్ 25 నుంచి ఫిబ్రవరి 10 వరకు నిరంతర వైద్య సేవలు

## ఉమ్మడి వరంగల్, కొత్తగూడెం జిల్లాల సమన్వయంతో సన్నాహాలు పూర్తి

ములుగు, నవంబర్ 29, మేజర్ న్యూస్ – సూర్య : రాబోయే మహా మేడారం శ్రీ సమ్మక్క–సారలమ్మ జాతర 2026కు భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధునాతన వైద్య సేవలను అందించేందుకు సమగ్ర ఆరోగ్య ప్రణాళిక సిద్ధమైందని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు. ములుగు కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారులతో నిర్వహించిన సమన్వయ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. జాతర విధుల్లో వైద్య సిబ్బంది ఒత్తిడికి లోను కాకుండా సేవను ఓన్ డ్యూటీగా స్వీకరించి పనిచేయాలని సూచించారు. జాతర కాలంలో ఎంజీఎం వరంగల్, భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి, ములుగు జిల్లా ఆస్పత్రుల నుంచి నిపుణులను డిప్యూట్ చేస్తూ, డిసెంబర్ 25–31 మధ్య రోజుకు 3 శిబిరాలు, జనవరి 1–18 వరకు రోజుకు 10 శిబిరాలు, జనవరి 19–27 వరకు రోజుకు 20 శిబిరాలు, జనవరి 28–31 వరకు రోజుకు 72 వైద్య శిబిరాలు, ఫిబ్రవరి 1–10 వరకు అనంతర వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. మొత్తం 340 రకాల మందులు, సర్జికల్ పరికరాలు, 19 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు సిద్ధం చేయబడుతున్నాయని తెలిపారు. రిఫెరల్ మెడికల్ సర్వీసుల కోసం తాడ్వాయి పిహెచ్సీని ఫస్ట్ రిఫెరల్, ఏటూరునాగారం–ములుగును సెకండ్ రిఫెరల్, ఎంజీఎం వరంగల్ను టెరిషరీ కేర్ సెంటర్గా వినియోగించనున్నట్లు చెప్పారు. నిపుణులైన వైద్యులు, వైద్యాధికారులు, ప్యారామెడికల్ స్టాఫ్, రాపిడ్ రెస్పాన్స్ టీములు, సపోర్టింగ్ సిబ్బంది డిప్యూటేషన్ కోసం సంబంధిత శాఖలకు ముందుగానే లేఖలు పంపినట్లు తెలిపారు. ఇంటర్ డిపార్ట్మెంటల్ సమన్వయం, ఔషధాల నిల్వలు, వ్యాధి పర్యవేక్షణ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులు డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ రవి రాథోడ్, డాక్టర్ ప్రసాద్, జిల్లా ఉప వైద్యాధికారులు డాక్టర్ విపిన్ కుమార్, డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, ప్రసాద్, వెంకటపతి రాజు, మానిటరింగ్ సూపర్వైజర్లు వెంకట్ రెడ్డి, సురేష్ బాబు, భూపాల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్బీఎస్కే డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసింది కేసీఆర్

## దీక్ష దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు శాలువాలతో సన్మానం



ములుగు టౌన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో... అనే నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభమైన కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు తిప్పి కొత్త చరిత్రకు నాంది పలిచిందని టీఆర్ఎస్ ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ పేర్కొన్నారు. ములుగు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దినోత్సవ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చెన్న విజయ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమవుతుంది అన్న నమ్మకం ప్రజల్లో మళ్లీ రగిలించిన వ్యక్తి కేసీఆర్ అన్నది చరిత్ర చెప్పే సత్యమని, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధన కోసం ప్రాణాలనైనా పణంగా పెట్టే ధైర్యం చూపిన నేత కేసీఆర్ అని, ఆయన వీరోచిత సంతకం తెలంగాణ చరిత్రలో శాశ్వత ముద్రగా నిలిచిపోయిందని చెప్పారు. నవంబర్ 29 దీక్ష లేకుంటే డిసెంబర్ 9న కేంద్ర ప్రకటన ఉండేదే కాదని, ఆ ప్రకటన లేకుండా తెలంగాణ సాధ్యం కాలేదని స్పష్టం చేశారు. దశాబ్దాల పోరాట ఫలితమే తెలంగాణే గానీ పాలకుల దయాదాక్షిణ్యంతో రాలేదని, ఉద్యమ జ్ఞాపకాలు నిత్యం తన గుండెల్లో రగిలిపోతూ 'జై తెలంగాణ' నినాదాన్ని ప్రతిధ్వనింపజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, గరిగే రఘు, పలువురు ఉద్యమకారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కోమటికుంట టూ ఎర్రగుంట రోడ్డు పనుల ప్రారంభం



మల్హార్, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : గ్రామ రైతులు గతంలో చేసిన అభ్యర్థన మేరకు ఏఎమ్మార్ కంపెనీ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సిఎస్ఆర్ నిధుల ద్వారా కోమటికుంట నుండి ఎర్రగుంట వరకు రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. కోమటికుంట ఆయకట్టు రైతులతో కలిసి ఏఎమ్మార్ ప్రతినిధులు ఎస్ఓ సురేష్ బాబు, ల్యాండ్ ఆక్వేషన్ ఆఫీసర్ రామచంద్రమూర్తి పనులను పర్యవేక్షించారు. ఏఎమ్మార్ ఉద్యోగులు, వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం , సిఎస్ఆర్ సూపర్వైజర్ బొబ్బిలి నరేష్, నారమల్ల నరేష్ ,ఇందారపు రజాక్, ఆధ్వర్యంలో ఈ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు మేరుగు ఆగయ్య, మేరుగు కిరణ్ కుమార్, మేనం నరేష్, మేనం సురేష్, గండ్ల లింగారావ్, పేరాల అశోక్ రావు తదితరులు ఏఎమ్మార్ కంపెనీకి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## తొమ్మిది క్లస్టర్లలో నామినేషన్లు



కాటారం, నవంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో మండలంలో మూడ వ విడతలో ఎన్నికల నిర్వహ ణ జరుగుతుందని, నామినేషన్లు స్వీకరించేందుకు మండలా న్ని తొమ్మిది క్లస్టర్లుగా ఏర్పా టు చేసినట్లు ఎంపీడీవో అడ్డూరి బాబు వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల సూచనలు చేశారు. మండలం లోని 24 గ్రామపంచాయతీల సర్పంచులకు, 210 వార్డుల కు నామినేషన్ల స్వీకరణకు మొత్తం తొమ్మిది క్లస్టర్లు ఏర్పాటు చేసి క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలు ఒకేచోట నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.దామరకుంట గ్రామ పంచాయతీ క్లస్టర్లలో దామరకుంట, గుండ్రాత్ పల్లి, విలాసాగర్ క్లస్టర్ పరిధిలో గంగారం, ధర్మసాగర్, విలాసాగర్, రేగులగూడెం క్లస్టర్ పరిధిలో రేగుల గూడెం, శంకరంపల్లి, ధన్వాడ క్లస్టర్ పరిధిలో ధన్వాడ, గుమ్మాల పల్లి, ఆదివారంపేట, ఒడిపిలవాంచ క్లస్టర్ పరిధిలో వీరాపూర్, జాదురా వుపేట, ఒడిపిలవాంఛ, కాటారం క్లస్టర్ పరిధిలో కాటారం, చిదిన్నెపల్లి క్లస్టర్ పరిధిలో చిదిన్నెపల్లి, నస్తూర్ పల్లి, ప్రతాపగిరి, చింతకాని క్లస్టర్ పరిధిలో చింతకాని, ఇబ్రహీంపల్లి, బయ్యారం, కొత్తపల్లి క్లస్టర్ పరిధిలో కొత్తపల్లి, మేడిపల్లి, మద్దులపల్లి, అంకుషాపూర్ లో నామినేషన్ల సేకరణ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసేవారు కొత్త బ్యాంకు ఖాతాను అదే శాఖలో లేదా ఏదైనా ఇతర బ్యాంకులలో కొత్త ఖాతాను తెరవాలన్నారు. రిజర్వేషన్ ఉన్న స్థానంలో కుల ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్ ఫోటోలు, ఓటరు గుర్తింపు కార్డు, నోడ్యూస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో మహా అన్న ప్రసాదం



పరకాల, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య:పరకాల పట్టణంలోని హరిహరసుత అయ్యప్ప దేవాలయంలో శనివారం రఘు రాజిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేశారు. అన్న ప్రసాద కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించి దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాపూరావు గురుస్వామి, దేశపతి గురుస్వామి, కానుగుల గోపీనాథ్, సంఘ పురుషోత్తం, చాట్ల రజినీకాంత్, బండారి యాదగిరి, తదితరులు స్వాములు పాల్గొన్నారు.

# నేటినుండి రెండో విడత

# నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం




### అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 29 మేజర్ న్యూస్ గ్రామపంచాయతీ 2వ విడత ఎన్నికలు నిర్వహణకు 30వ తేది ఆదివారం ఉదయం 10.30 గంటల లోపు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఆదివారం 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్, అనంతరం 30వ తేది నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. 2వ విడతలో చిట్యాల మండలంలో 26 గ్రామ పంచాయతిలకు, 218 వార్డులకు, టేకుమట్ల మండలంలో 25 పంచాయతిలకు, 198 వార్డులకు, భూపాలపల్లి మండలంలో 26 గ్రామ పంచాయతీలకు, 216 వార్డులకు, అదేవిధంగా పలిమెల మండలంలో 8 గ్రామ పంచాయతిలకు 62 వార్డులకు మొత్తం నాలుగు మండలాలలోని 85 గ్రామ పంచాయతీలకు,694 వార్డులలో ఎన్నికలు నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోటిఫికేషన్, నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. నోటిఫికేషన్ గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామంలోని ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేయాలని, అలాగే ఓటరు జాభితా నోటీస్ బోర్డులో పెట్టాలని సూచించారు.నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు నియమించిన ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, ఎంసిసి టీమ్ లు పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీ లు తొలగించి 24, 48, 72 గంటల నివేదికకు ఎంపీడీవోలు ధ్రువీకరణతో నివేదిక అందచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రజలు పిర్యాదు చేసేందుకు వీలుగా కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేసేలా 9030632608 సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ ఫారాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని

# తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



పర్వతగిరి, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని పర్వతగిరి మండలంలోని పలు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం తనిఖీ చేశారు. పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు, చింత నెక్కొండ, చౌటుపల్లి, సోమారం, వడ్లకొండ గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.జిల్లాలో మొదటి దశలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేటితో ముగిస్తున్నందున నామినేషన్ స్వీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ద్వారా అందిస్తున్న వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట డిపిఓ కల్పన, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపిఓ శేషు స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## పక్కాగా అభ్యర్థుల ప్రచార ఖర్చు నమోదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల పోటీ లో నిలిచే అభ్యర్థుల ఖర్చు లను నిర్ణిత ఫారం లో జాగ్రత్త గా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. అభ్యర్థుల ప్రచార ఖర్చు నమోదు చేసే అంశం పైన వ్యయ పరిశీలకులు జయశ్రీ, ఎక్స్పెండిచర్ మానటరింగ్ నోడల్ ఆఫీసర్ కోదండ రాములు,మండల వ్యయ పరిశీలకులు, అన్ని మండలాల ఎంపీడీఓ ల తో మినీ కాన్ఫరెన్స్ హల్ లో ₹కలెక్టర్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్₹ మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థులు ఎంత మేరకు ఖర్చు పెట్టాలానే అంశం మీద పూర్తి గా ఎంపీడీఓ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిమితిని ఎన్నికల సంఘం నిర్ణయించిం దన్నారు.ఫైనల్ గా పోటీ లో ఉండే అభ్యర్థులు కు ఇచ్చిన ఎన్నిక ల వ్యయముల ఖాతా నిర్వహణ రిజిస్టర్ లో పొందుపరిచిన ప్రొఫార్మా 1,2,3 లలో నమోదు అయిన ఖర్చు వివరాలను వ్యయ పరిశీలకులు పక్కాగా చెక్ చేయాలన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎంసీఎంసి టీం లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రేట్ చార్ట్ ప్రకారం మాత్రమే అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చు లను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ లు తహసీల్దార్ లు సమన్వయము చేసుకొని పోటీలో ఉండే అభ్యర్థులకు వివిధ రకాల అనుమతులను నిర్ణిత గడువు లోగ ఇవ్వాలన్నారు.

### జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ సంకీర్త్



భూపాలపల్లి టౌన్ నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా జడ్జి సిహెచ్ రమేష్ బాబు ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా చట్టం-శాసన వ్యవస్థ సమన్వయం, శాంతి భద్రతల నిర్వహణ, కేసుల వేగవంతమైన పరిశీలన తదితర అంశాలపై చర్చలు జరిపారు.జిల్లాలో న్యాయ వ్యవస్థ పోలీసు వ్యవస్థల మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలపై ఎస్పీ జిల్లా జడ్జి కి వివరించారు జిల్లాలో శాంతి భద్రతల స్థితిగతులు, నేరాల నియంత్రణ, పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పోలీసు-న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఇరువురు అభిప్రాయపడ్డారు.

# నూతన ముసాయిదా చట్టంపై సలహాలు సూచనలు అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి,సూర్య ప్రతినిధి నవంబర్ 29 మేజర్ న్యూస్: నూతన ముసాయిదా చట్టంపై రైతులు తన తమ సలహాలు సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడానికి, నకిలీ విత్తనాలపై నిషేధం విధించడానికి, విత్తనాల దిగుమతిని సరళీకరించడానికి రైతు హక్కులను రక్షించడానికి నూతన విత్తన చట్టం ముసాయిదా ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పోలీస్, ఉద్యాన, విత్తన కంపెనీలు, ఇన్ పుట్ డీలర్లు, రైతుల ఉత్పత్తి సంఘాలు అనుబంధ సంస్థలు, రైతులతో అభిప్రాయ సేకరణ చర్చా సదస్సుకు ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు.నూతన విత్తన చట్టం-2025 రైతులు సలహాలు, సూచనలు అందించాలని ఆయన సూచించారు.భారత ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా పై చేయవలసిన మార్పులు, చేర్పులపై రైతులు, విత్తన డీలర్లు, ఇన్ పుట్ డీలర్లు, రైతు సంఘాలు తమ





అమూల్యమైన సూచనలు, సలహాలు అందించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాణిజ్య ప్రక్రియల సరళీకరణ, నిబంధనల ఉల్లంఘన జరిగినపుడు కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. నాణ్యత నియంత్రణ చర్యలు వంటి అంశాలను ఈ చట్టంలో స్పష్టంగా ఆయన పొందుపరిచినట్లు వివరించారు.పార్లమెంటులో ఈ చట్టాన్ని ఆమోదించడానికి ముందు, రైతులు, ఎన్జీఓలు, రైతు సంఘాలు, లబ్ధిదారుల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించి, వాటిని ముసాయిదాలో పొందుపరిచి ఆమోదం తర్వాతే ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.ఈ ప్రతిపాదిత చట్టంలో మొత్తం 10 అధ్యాయాలు, 48 విభాగాలు ఉన్నాయని కలెక్టర్ వివరించారు. 1966 విత్తన చట్టంలోని లోపాలను సవరించి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన చట్టం రూపొందించబడినట్లు చెప్పారు.ఇలాంటి కీలక చట్టంపై ప్రతి రైతు తమ అభిప్రాయాలు, సూచనలు తప్పక తెలియజేయాలని కోరుతూ, అందుకున్న సూచనలను ప్రభుత్వంకు సమగ్ర నివేదికగా పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ నరేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఉద్యాన వన అధికారి సునీల్ కుమార్, మహదేవపూర్ వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీపాల్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత నామినేషన్ల ఏర్పాట్లను పూర్తి చేయండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఐదు మండలాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులు,

### రిటర్నింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, నవంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం నుండి మొదలవుతుందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సంబంధిత మండలాల ఎంపీడీవోలు, అధికారులు పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్ నుండి రెండో విడతలో నామినేషన్లు ఈ నెల 30 నుండి డిసెంబర్ 2 తేదీ వరకు స్వీకరించనున్న ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, పరకాల మండలాల ఎంపీడీవోలు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడత నామినేషన్ల ప్రక్రియ నేటి (ఆదివారం) నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎంపీడీవోల వద్ద నుండి నామినేషన్ల సామగ్రిని రిటర్నింగ్ అధికారులు వెంటనే తీసుకోవాలన్నారు. నామినేషన్ల సామగ్రి ని తనిఖీ చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో విద్యుత్తు సౌకర్యం ఉండాలని, కార్యాలయంలో పరిశుభ్రత బాగుండేలా చూసుకోవాలన్నారు. హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేయడంలో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఎంసీసి నిబంధనలు పాటించాలని, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలు చేయాలన్నారు. ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కాగా రెండవ విడతలో ఆదివారం నుండి నామినేషన్ల స్వీకరణ జరిగే ధర్మసాగర్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు, 186 వార్డులు, 186 పోలింగ్ కేంద్రాలు, హసన్ పర్తి మండలంలో 15 గ్రామ పంచాయతీలు, 138 వార్డు స్థానాలు, 138 పోలింగ్ కేంద్రాలు, ఐనవోలు మండలంలో 17 గ్రామ పంచాయతీలు, 170 వార్డులు, 170 పోలింగ్ కేంద్రాలు, వేలేరు మండలంలో 12 గ్రామ పంచాయతీలు, 106 వార్డులు, 106 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అదేవిధంగా పరకాల మండలంలో 10 గ్రామపంచాయతీలు, 94 వార్డులు, 94 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.



# చంద్రు తండ,రామోజీ కుమ్మరి గూడెం తండా లు ఏకగ్రీవం

వర్ధన్నపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండల పరిధిలోని చంద్రు తండ సర్పంచ్ అభ్యర్థి భూక్యా నీల రవి, రామోజీ కుమ్మరి గూడెం తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా సుశీల శంకర్ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కైవసం చేయడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కావడం అనేది ఐక్యతకు, ప్రజల నమ్మకానికి నిదర్శనం. చంద్రు తండ, రామోజీ కుమ్మరి గూడెం తండా గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి పనుల కోసం నా ఎస్ డి ఎఫ్ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలి అని తెలిపారు.అనంతరం సర్పంచ్ అభ్యర్థులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఇల్లంద, దమ్మన్నపేట, రామారం, దివిటీపల్లి సర్పంచ్ల చేత నామినేషన్ దాఖలు చేయించే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, దమ్మన్నపేట, రామారం, దివిటీపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులతో కలిసి నామినేషన్లు అధికారికంగా దాఖలు చేయించి, వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి రెండవ విడత నామినేషన్ ప్రక్రియ

### జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల్లో

### నామినేషన్ స్వీకరణ కు ఏర్పాట్లు పూర్తి

### ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 29 మేజర్ న్యూస్ : సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే రెండవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ నుండి డిసెంబర్ 2 వ తేదీ వరకు జనగామ, నర్మెట్ట,తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాలకు సంబంధించిన 79 గ్రామపంచాయతీలు, 710 వార్డులకు జరిగే రెండవ విడత నామినేషన్ ప్రక్రియ కు సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని, నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# రెండవ విడత నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గ్రామ పంచాయతీ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం తెలిపారు. ఇప్పటికే మొదటి విడతలో వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని మూడు మండలాల్లోని 91 గ్రామ పంచాయతీలు, 800 వార్డ్ సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ శనివారం సాయంత్రం నాటితో సజావుగా పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 30 నుండి డిసెంబర్ 02వ తేదీ వరకు రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ లోని దుగ్గొండి, నల్లబెల్లి మండలాల్లో, వరంగల్ రెవెన్యూ డివిజన్ లోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని 117 సర్పంచ్ స్థానాలకు, 1008 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామపత్రాలు దాఖలు చేయవచ్చని, డిసెంబర్ 02 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. అన్ని కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచామని అన్నారు. ఎన్నికల నియమావళిని విధిగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు .



### దివ్యాంగులు దృఢ సంకల్పంతో

# ముందుకు సాగాలి

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ టౌన్, నవంబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలను హనుమకొండ జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు సంకల్పసిద్ధులని వారికున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే వారు ఎంచుకున్న రంగంలో రాణిస్తారని అన్నారు. దివ్యాంగులను కాపాడుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ఆ దిశలో కృషి చేయాలని అన్నారు. వివిధ రకాల ఆటల పోటీలో పాల్గొనే వారు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా పేరు నిలబెట్టాలని, అందుకు నిర్వాహకులు ఉత్సాహవంతులైన దివ్యాంగులకు తగు సహకారం అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలో వారిని రాష్ట్ర స్థాయిలో పంపంచి గెలుపొందిన వారికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ మూడున రాష్ట్రస్థాయిలో బహుమతి ప్రదానోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో క్యారమ్, చెస్, రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో తదితర పోటీలు నిర్వహించుటకు అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ కె .అనితా రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్హెచ్వో డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ గీత, హనుమకొండ సిడిపివో ఎం విశ్వజ, బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, చైల్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది సుమలత, రజిత, శ్వేత,తేజశ్వి, రాజేష్,అరుణ, కళ్యాణి, రాజ్యలక్ష్మి, మానస, దివ్యాంగుల సంఘ ప్రతినిధులు బిల్ల మహేందర్, గాడిపల్లి ప్రశాంత్, ,టిటిడి ఆశ్రమ పాఠశాల, బన్ను,లిటిల్ ఫ్లవర్, మల్లికాంబ మనోవికాస కేంద్రం, ప్రభుత్వ దివ్యాంగ బాలుర బాలికల వసతి గృహ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్, ఏంసి ఏంసి, కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ ఏర్పాటు

### ప్రారంభించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్

**కంట్రోల్ రూమ్ నెంబర్ - 9100817108**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్,లను, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 24 గంటలు పని చేసే కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. మీడియా లో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు. ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 9100817108 అందుబాటులో ఫోన్ చేసి చెప్పవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు,డిపిఓ హరిప్రసాద్, డిపిఓ పి.రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు స్వరూప, పుల్లారావు ఏంసిఏంసి సభ్యులు ఏంఏ.ఫిరోజ్, కె.రాము, సిబ్బంది విక్రమ్ తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు

# ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 29 (మేజర్ న్యూస్):గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్/వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిస్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171- ఏ ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171- బి ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171- సి ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించ బడతాయని తెలిపారు. వీటికి సెక్షన్ 171- ఈ, 171- ఎఫ్ ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా, డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్



మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళులు తెలిపారు.తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం కాళోజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యం గా 14 ఏండ్లు అకుంఠిత దీక్ష ఉద్యమాన్ని నడిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ అణువణువూ తెలిసి, ప్రజల గోసలను ప్రపంచానికి తెలిపి, స్వరాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్ అని పేర్కొన్నారు. 4 కోట్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన కారణజన్ముడు కేసీఆర్ అని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఉద్యమం ద్వారా భావజాల వ్యాప్తి చేసి, సకల జనులను ఏకం చేసి ఉద్యమాన్ని స్వరాష్ట్ర ఏర్పాటు తీరానికి చేర్చిన గొప్ప దార్శనికుడు కేసీఆర్ అని తెలిపారు.తెలంగాణకు 60 ఏండ్లలో జరిగిన వివక్షతను, అన్యాయాన్ని ప్రజలకు తెలిసేలా చేసి, నాటి పాలకుల మెడలు వంచి తెలంగాణను కొట్లాడి సాధించిన నేత కేసీఆర్ అని పేర్కొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ కేసీఆర్ పోరాటం వలనే తెలంగాణ వచ్చిందన్నారు. కేసీఆర్ ఉద్యమ ప్రస్థానంలో 2001 నుంచి నేటి వరకు కొనసాగాను. నాడు 2009 కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరిన నాడు వెంట ఉన్నామన్నారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసిన నేత కేసీఆర్ అని అన్నారు.14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణను కొట్లాడి తెచ్చిన ఉద్యమనేత కేసీఆర్ అని, 10 ఏండ్ల కేసీఆర్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, 11 రోజుల ఉధృత ఉద్యమ ఫలితమే డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన అని అన్నారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే రణ నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించిన నేత కేసీఆర్ అని అన్నారు.ఉద్యమకారుల బలిదానాలు, తెలంగాణ సకల జనుల ప్రజానీక పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, లింగంపెల్లి కిషన్ రావు, మర్రి యాదవ రెడ్డి, ఎల్లావుల లలితా యాదవ్, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, ఇమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు జనార్ధన్ గౌడ్, రవీందర్ రావు, నయీమొద్దీన్, పులి రజినీకాంత్, రజినీకుమార్, హరి రమాదేవి, దూలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల్లో పూర్తి పారదర్శకత, నిష్పాక్షికత తప్పనిసరి

**చెక్ పోస్టు తనిఖీల నుంచి పోలింగ్ కేంద్రాల వరకు**
**ప్రతి దశలో ఖచ్చితత్వం పాటించాలి**
**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**
**గ్రామ పంచాయతీ సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి**



రేగొండ, నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో జరగనున్న తొలి విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకతతో, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన రేగొండ మండలంలోని రేగొండ, రంగయ్యపల్లి, దమ్మన్నపేట గ్రామ పంచాయతీలను సందర్శించి, రూపిరెడ్డిపల్లి చెక్పోస్టు ను పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన.. చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా తనిఖీ చేయాలని సూచించారు. అనుమానాస్పద చలనం ఏదైనా కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తరువాత నామినేషన్ కేంద్రాలను పరిశీలించి, సౌకర్యాలు, నామినేషన్ స్వీకరణ విధానం, రికార్డుల నిర్వహణపై ఆర్ఓ, ఏఆర్ఓ లతో



సమావేశమై సూచనలు అందించారు. అభ్యర్థులకు అందించే మార్గదర్శకాలు ఖచ్చితంగా అమలులో ఉండాలని చెప్పారు. అదే విధంగా పోలింగ్



కేంద్రాలను సందర్శించి, అక్కడ కనీస మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ లు, తహసీల్దార్ల కు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్ఎస్టి బృందాలతో మాట్లాడిన పరిశీలకులు, ఇప్పటివరకు టీమ్ నిర్వహించిన తనిఖీలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు, చేపట్టిన చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఎటువంటి అలసత్వం లేకుండా పటిష్ట పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వేంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**అచ్చు తండా బిఆర్ఎస్ కార్యకర్తలు**
**కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు**

తొర్రూరు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రురు మండలం హచ్చు తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ భిక్షపతి కారు పార్టీకి రాజీనామా చేసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ గ్రామాల యొక్క అభివృద్ధి ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. అనంతరం బానోత్ బిక్షపతి మాట్లాడుతూ, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ, ఇంచార్జ్ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి పనులు ఆకట్టుకోవడంతో కాంగ్రెస్



పార్టీలో చేరినట్టు పేర్కొన్నారు. అనంతరం బిక్షపతిని కాంగ్రెస్ కండువా కప్పి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించారు.



# ఎలక్షన్ నిర్వహణపై జిపిఓలకు అవగాహన సదస్సు

**తొర్రూర్ ఆర్డిఓ గణేష్**

తొర్రూర్ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్ ఎలక్షన్ల నిర్వహణపై గ్రామ పాలన అధికారులకు ప్రత్యేక అవగాహన సదస్సు ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో గణేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలక్షన్ నిబంధనల ప్రకారం ఓటింగ్ ప్రశాంతత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిపిఓ లకు పోలీస్ అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది. గ్రామాల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎవరైనా ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిప్యూటీ తహశీల్దార్ నరసయ్య,ఎస్సై గొల్లమూడి ఉపేందర్, వివిధ గ్రామాల జిపిఓ లు ఎంపీడీవో, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**మండలంలోని ఆయా గ్రామాల నామినేషన్ సెంటర్ల పరిశీలన**
**తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్**

తొర్రూర్ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని ఆయా గ్రామాలగ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రేపటినుండి సెకండ్ ఫేస్ ఎన్నికలకు నామినేషన్స్ తీసుకోవడం జరుగుతున్న తరుణంలో శనివారం తొర్రూరు సిఐ గణేష్ ఆధ్వర్యంలో అన్ని నామినేషన్ సెంటర్స్ ను విజిట్ చేసి తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా నామినేషన్ సెంటర్స్ వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్న కారణంగా ఎవరూ






కూడా నామినేషన్ సెంటర్స్ వద్ద గుమి కూడడం గాని ర్యాలీలు తీయడం గాని చేయరాదు ఆయన తెలిపారు. నామినేషన్ సెంటర్స్ వద్దకు పోటీ చేయు అభ్యర్థి అతనిని బలపరిచే ఇద్దరు వ్యక్తులు మాత్రమే రావలసి ఉంటుంది నామినేషన్ సెంటర్ వద్ద 200 మీటర్ల లైను వరకు కూడా ఎటువంటి వాహనాలని నిలపరాదు ఆయన అన్నారు. కావున ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. లేనియెడల నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎస్సై గొల్లమూడి ఉపేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో వెంటనే నమోదు చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**మల్లికుదుర్ల, వేలేరు లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**వేలేరు లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించిన కలెక్టర్**



వేలేరు రూరల్, నవంబర్ 29 ,మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం విక్రయించిన రైతు వివరాలను వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, వేలేరు లలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారని, ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ నిర్వాహకులను అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎన్ని గన్నీ సంచులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను కలెక్టర్ అడిగారు. కొనుగోలు కేంద్రాలలో రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కాంటా పూర్తయిన వెంటనే ట్యాబ్ లో రైతు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లో చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆన్నారు. గన్నీ సంచులను భద్రపరచుకోవాలని సూచించారు. ధాన్యం కాంటాలు పూర్తికాగానే సంబంధిత మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఏరోజుకు ఆ రోజుకే నమోదు చేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.



## విద్యార్థులు ఆంగ్ల భాషను మెరుగుపరచుకోవాలి కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్ల భాషను మరింత మెరుగు పర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం వేలేరులోని ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా 6, 7 తరగతులను, ప్రాథమిక పాఠశాలలోని మూడో తరగతి ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఆంగ్ల భాషలో బోధన సాగుతుందా అని, పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిడ్లైన్ టెస్ట్ జరగగా పరీక్షా



పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను ఆంగ్ల భాషలోని రైమ్స్, పదాలను గురించి అడిగారు. ఉపాధ్యాయులను ఇంగ్లీష్ ఎన్ రీచ్ మెంట్ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాషను విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. అక్కడే ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల సంఖ్యను, అందిస్తున్న పౌష్టిక ఆహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు.

### తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్

వేలేరు తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సాదా బైనామా దరఖాస్తులు, సాధారణ ఫైళ్లు, పిఓటి, భూభారతి దరఖాస్తులు, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి తహసిల్దార్ కోమిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంఈఓ చంద్రమౌళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విత్తన ముసాయిదా చట్టం 2025 అభిప్రాయ సేకరణ పై సమావేశం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్.29, మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ శాఖ అధ్వర్యంలో విత్తన ముసాయిదా చట్టం.2025 పై అవగాహన కల్పించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన విత్తన డీలర్లు ఫార్మర్ ప్రొడ్యూసర్, ఆర్గనైజేషన్ సభ్యులు మరియు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చ గోష్టి నిర్వహించారు. ఇందులో భాగంగా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ మాట్లాడుతూ సీడ్ యాక్ట్ 1966 మరియు సీడ్స్ కంట్రోల్ ఆర్డర్ 1983 ను భర్తీ చేయడానికి డ్రాఫ్ట్ సీడ్స్ బిల్లు 2025 ప్రతిపాదించబడిందని నాణ్యమైన విత్తనాలు నాటే పదార్థాల ఉత్పత్తి విక్రయం సరఫరాను నియంత్రించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందని, రైతులకు నాణ్యమైన ప్రమాణాలు గల విత్తనాలు అందేలా చూడడం నకిలీ నాసిరకం విత్తనాల విక్రయాన్ని అరికట్టే చర్యలు తీసుకునేలా చేస్తుందని విత్తనాల దిగుమతులను సడలిస్తూ రైతుల హక్కులను రక్షించడానికి కూడా ఈ బిల్లు ఉద్దేశించబడిందని నిర్వాహణ పరంగా సులభ వ్యాపార వాతావరణం, నేరాలకు పాల్పడినట్లయితే కఠినమైన శిక్షలు అమలు చేయబడతాయని తెలిపారు. ఈ బిల్లుపై అభిప్రాయాలు సూచనలు స్వీకరించడానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెబ్సైట్లో ముసాయిదా ఉంచబడిందని అన్నారు.డ్రాఫ్ట్ సి బిల్లు 2025 యొక్క ప్రధాన మార్పులు విత్తన రకాల నమోదు రైతుల సాంప్రదాయ రకాలు మరియు ఎగుమతి కోసం మాత్రమే ఉన్న రకాలను మినహాయించి అన్ని వాణిజ్య విత్తనాలకు నమాదు తప్పనిసరని 1966 చట్టంలో నోటిఫైడ్ చేసిన రకాలు ఆటోమేటిక్ గా నమోదు చేయబడతాయని వ్యాపార సంస్థల నమోదు విత్తన ఉత్పత్తిదారులు మాత్రమే కాదు ప్రొడ్యూసర్స్, డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్, నర్సరీస్ లు కూడా తప్పనిసరిగా నమోదు కావాలని విత్తనాలు సరఫరా ప్యాకెట్





మీద వాటి యొక్క పూర్తి వివరాలను పొందుపరచాలని క్యూఆర్ కోడ్ ఉండాలని నాణ్యత ప్రమాణాలు సర్టిఫికేషన్ ఉండాలని దిగుమతులకు అనుమతించిన నియంత్రణ వ్యవస్థకు లోబడి ఉంటుందని నేరాలకు పాల్పడిన డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లకు 30 లక్షల వరకు పెనాల్టీ మరియు మూడు సంవత్సరాల శిక్షాకాలం వరకు జైలు శిక్ష ఉంటుందని రైతులు తమ పొలంలో పండించిన విత్తనాలు ఉంచుకోవడం, నాటుకోవడం అమ్ముకోవడం లాంటి హక్కులుంటాయని అన్నారు.(బ్రాండ్ పేరుతో అమ్ముకోకూడదు).ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల కె వి కే సైంటిస్ట్ దిలీప్, మరిపెడ ఏ.డి.ఏ విజయ్ చంద్ర, మహబూబాబాద్ ఏ డి.ఏ శ్రీనివాస్ వివిధ గ్రామాల కు చెందిన విత్తన డీలర్లు, మండల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కాళీ ప్రసాద్**



గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భూనిర్వాసితులతో కలిసి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావ్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితుల అధ్యక్షుడు బూర్గుల యుగేందర్,హంగీరిగే నర్సింగరావు, పాకిడే నరసింగరావు,రైతులు,హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్,జిల్లా కార్యదర్శి కూతురు రాజు,గీసుగొండ మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవికుమార్,జక్క చేరాలు,మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30 న అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయండి



## తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్)రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న

ములుగు క్రైమ్, నవంబర్ 30: (మేజర్ న్యూస్ సూర్య): ఆదివారం నేడు ములుగులో జరగనున్న గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న పిలుపునిచ్చారు. శనివారం ములుగు సిపిఐ(ఎంఎల్) కార్యాలయంలో పల్లెబోయిన స్వామి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరి మరణం హిమాలయాలకంటే ఉన్నతమైనదని, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య, చంద్ర పుల్లారెడ్డి, పొట్ల రామనర్సయ్య, నీలం రామచంద్రయ్య తదితరులు ఆ కోవలోకి వస్తారని పేర్కొన్నారు. నిస్వార్ధంగా సమాజంలో దోపిడీ, పీడన పోవాలని, భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం, పీడిత, తాడిత ప్రజలకు అండగా ఉంటూ తుది శ్వాస వరకు పనిచేస్తూ గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ప్రాణాలర్పించిన సామ అంతిరెడ్డి, పూలక్క, కొండన్న, మధుసూదన్ రాజ్, మండ్ల సుబ్బారెడ్డి, వినోదన్న, దాట్ల వెంకట రామరాజు, ముత్తెబోయిన వెంకట్రామయ్య, దామోదర్(వనం నారాయణ) రామన్న గౌడ్, సోమాచారి, భూపతన్న, సురేష్, మధు, అశోక్, రంగన్న, భూరెడ్డి కృష్ణారెడ్డి (జనార్ధన్) సోయం కన్నయ్య, నరసయ్య, మురళి, అవిలి రౌభక్క, బొమ్మిడి సమ్మయ్య (జనార్ధన్), చక్రపాణి, గౌరన్న, భారతక్క తదితర గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ అమరవీరులను స్మరిస్తూ సభ జరుపుతున్నట్లు తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలు పేద, మధ్యతరగతి వర్గాలకు భారంగా తయారయ్యాయని, పాలక వర్గాలు వర్గాలు పేదలకు కూడు,గుడ్డ, నీడ కల్పించలేకపోయాయని, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉత్పత్తి వనరులపై హక్కు కోసం అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని, ఆదివారం ములుగులో జరగనున్న అమరవీరుల వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుకూలీ సంఘం ఏఐకేఎంకేఎస్ ములుగు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ నరసింహ, పల్లెబోయిన స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్ల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చులు నియమావళి ప్రకారమే నమోదు చేయాలి



## జిల్లా వ్యయ పర్యవేక్షకులు రవి

కొత్తపల్లిగోరి (రేగొండ), నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క ఖర్చును ఎన్నికల నియమావళి ప్రకారం తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వ్యయ పర్యవేక్షకులు రవి స్పష్టంచేశారు. శనివారం కొత్తపల్లిగోరి మండలంలో పర్యటించిన ఆయన ఎన్నికల వ్యయ నియంత్రణ చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు ప్రచార ఖర్చులపై పూర్తి పారదర్శకత పాటించాలన్నారు. ఎలాంటి గోప్య ఖర్చులు, వివరాలు దాచిపెట్టే ప్రయత్నాలు సహించబోమని హెచ్చరించారు. మండలంలో పనిచేస్తున్న ఎన్నికల ఖర్చు పర్యవేక్షణ బృందాల పనితీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించి, బృందాల విధులను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ప్రచార సామగ్రి పంపిణీ, వాహనాల వినియోగం, ప్రజా సభలు, మైకింగ్ లాంటి ప్రతి కార్యకలాపంలోనూ ఖర్చుల పర్యవేక్షణను కచ్చి తంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగాలంటే అధికారులు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాం ప్రసాద్, వ్యయ పర్యవేక్షణ బృంద సభ్యులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్



వరంగల్ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, వేయి స్తంభాల గుడి పునర్నిర్మాణం,కాజీపేట రైల్వే మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్,రామప్ప దేవాలయం అభివృద్ధి తదితర పనులపై సమీక్ష నిర్వహించడానికి వరంగల్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలలో కేంద్ర మంత్రితో కలిసి పాల్గొన్నారు.

# ఆర్టిఐ రక్షక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్ట సురేష్ బాబు



కాటారం, నవంబర్ 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామెరకుంట గ్రామానికి చెందిన సామాజికవేత్త కట్ట సురేష్ బాబును ఆర్.టి.ఐ (సమాచార హక్కు చట్టం) రక్షక్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం పారదర్శక పాలనకు పునాది, చాలా చోట్ల అధికారులు ఈ చట్టాన్ని పక్కగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, తప్పుడు కారణాలతో తిరస్కరణలు వస్తున్నాయని, ఇది ప్రజలలో నిస్పృహ కలిగిస్తుందని అన్నారు. ప్రజలందరికీ సమాచార హక్కు చట్టం పై సరైన అవగాహన కలిగేలా సంస్థ తరపున రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు తమ హక్కులపై ప్రశ్నించాలని, అధికార వ్యవస్థ పై భయపడకుండా సమాచారం అడిగే స్థితికి రావాలని కోరారు. ఈ సందర్భంగా కట్ట సురేష్ బాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్ట ప్రజలకు బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుంటే సమాజంలో పారదర్శకత , అవినీతి, అక్రమాలను వెలికి తీసి న్యాయస్థానాల ద్వారా అరికట్ట వచ్చిన అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి నిరూపించి దోషులను వెలుగులోకి తీవడమే కాకుండా రాజీలేని పోరాటం సాగిస్తామని సురేష్ బాబు స్పష్టం చేశారు. నా నియమాకానికి సహకరించిన ఆర్టిఐ రక్షక్ వ్యవస్థాపకులు సతీష్, సంస్థ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు సురేష్ బాబును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గంగదేవి పల్లిని సందర్శించిన విద్యార్థులు

### గ్రామ అభివృద్ధి పై పరిశీలన



గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి గ్రామాన్ని హన్మకొండ లోని విజేత హై స్కూల్ కు చెందిన 6,7,8,9 తరగతులకు చెందిన విద్యార్థులు సందర్శించినట్లు డిస్టిక్ ట్రైనింగ్ ఆఫీసర్,గ్రామాభివృద్ధి కమిటి అద్యక్షుడు కూసం రాజమౌళి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో జరిగిన అభివృద్ధిని చూడటానికి విద్యార్థులు గ్రామానికి వచ్చినట్లు తెలిపారు.గ్రామాభివృద్ధి కమిటీల పనితీరును,ప్రజల స్వచ్చంధ భాగస్వామ్యం, గ్రామానికి లభించిన రాష్ట్ర,జాతీయస్థాయి అవార్డులు, ప్రభుత్వం ప్రత్యేకంగా అందించిన నిధులు,వినియోగం గురించి విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు.కాగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యేకంగా చూడాలని గ్రామానికి వచ్చినట్లు పాఠశాల డైరెక్టర్ ప్రదీప్ తెలిపారు.ఇక్కడి అభివృద్ధి,పారిశుధ్యం, పచ్చదనం చాలా అద్భుతంగా ఉందని అభినందించారు.

# ఉన్నత చదువుల కోసం కేటీపిపి ఇంజనీర్స్ ఆర్థిక చేయూత




గణపురం రూరల్, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో కాంట్రాక్ట్ లేబర్ గా పని చేస్తున్న నాంపల్లి వేణు కుమార్తె నాంపల్లి రాజశ్రీ బీటెక్ 3వ సంవత్సరం సివిల్ కోదాడ ఇంజనీరింగ్ కాలేజీ లో చదువుతుండగా కే టిపిపి లో పనిచేస్తున్న ఇంజనీర్స్ ఆర్థిక చేయూతనందించారు. అన్యువల్ ఫీజ్ కోసం రూ. 55, వేలను కే టి ఫిపి చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాశ్ చేతుల మీదుగా వారికి అందజేశారు.

# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**గీసుగొండ మండలంలో మొత్తం జనాభా 32367**

**మొత్తం గ్రామ పంచాయతీలు 21**

**మొత్తం వార్డులు188... మొత్తం ఓటర్లు 28908**

**పురుషులు 13979,మహిళలు14928**

గీసుగొండ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో 2వ విడతలో జరిగే ఎన్నికలకు నేటి నుంచి ఏర్పాటు చేసిన కౌంటర్లలో నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో వి.కృష్ణవేణి తెలిపారు. శనివారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో 188 వార్డులు ఉండగా 28908 ఓటర్లు ఉన్నారని,అందులో పురుషులు 13979,మహిళలు14928 ,ఇతరులు 1 ఉన్నారని పేర్కొన్నారు.మండలంలో అత్యధికంగా ఎలుకుర్తిలో 3564 ఓటర్లు,అత్యల్పంగా హర్జ్యతండాలో 374 ఓటర్లు ఉన్నారని అన్నారు.నామినేషన్ల స్వీకరణ కోసం మండలంలో 7 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు.. గీసుగొండ మండల కేంద్రంలో... గీసుగొండ, మనుగొండలో రాంపురం,మనుగొండ, చంద్రయ్యపల్లి, శాయంపేటలో. .వంచనగిరి, శాయంపేట, కొనయమాకులలో బొడ్డు చింతలపల్లి, కొనయమాకుల, ఉకల్, మరియాపురం, మచ్చాపూర్ లో హర్జ్యతండా, దస్రుతండా, గంగదేవిపల్లి,




కొమ్మాలలో విశ్వనాథపురం నందానాయక్ తండా, కొమ్మల, సూర్యతండా, ఎలుకుర్తిలో...అనంతారం,ఎలుకుర్తి,ఆరపల్లి లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో కృష్ణవేణి తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేటట్లు అందరూ సహకరించాలని ఆమె పేర్కొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 29 (మేజర్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలోని గ్రామ పంచాయతీలను క్లస్టర్లను ఏర్పాటు చేసి ఒక రిటర్నింగ్ అధికారినీ, సహాయ రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల కర దీపికలో సవివరంగా





ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టి పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో టీచర్ల సమస్యలు ప్రస్తావించాలి

**సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి**

**ఉద్యోగ రక్షణ కల్పించాలి**

**ఎంపీ కడియం కావ్య కు టీఎస్ యుటిఎఫ్ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేత**

వరంగల్ నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)టెట్ నుండి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయించుటకు చట్టసభల్లో అంశాన్ని ప్రస్తావించాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య కు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.శనివారం సాయంత్రం ఎంపీ నివాస కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే రంజిత్ కుమార్,రాష్ట్ర ఆడిట్ కమిటి సభ్యులు డి కిరణ్ కుమార్, వరంగల్ జిల్లా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంపీని కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు. విద్యా హక్కు చట్టం 2010 నుండి అమల్లోకి వచ్చినప్పటికీ అంతకుముందు నియామకమైన ఉపాధ్యాయులకు కూడా టెట్ పరీక్ష నిర్వహించడం అసమంజసమని, ఉత్తీర్ణత సాధించనట్లయితే రెండు సంవత్సరాలలో టర్మినేషన్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేయడం అన్యాయమని ,ఈ అంశంపై తెలంగాణతో సహా ఇంకా ఐదు రాష్ట్రాలు రివ్యూ పిటిషన్ వేశాయని ,రానున్న పార్లమెంటు సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని కోరుతూ ఎంపీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.కాగా ఎంపీ కడియం కావ్య సానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల



కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సి సుజన్ ప్రసాదరావు, జిల్లా కోశాధికారి రవూఫ్ జిల్లా కార్యదర్శిలు, నామోజు శ్రీనివాస్ , కందగట్ల రమేష్ ,జి విజయ్, తాబేటి కుమార్,గుండు కర్ణాకర్, కె రవీందర్ , పోశాల కుమారస్వామి, దుద్యాల రవీందర్ ,బాదావత్ శ్రీనివాస్ , రామరాజుతదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

భీమదేవరపల్లి, నవంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. శివకుమార్ నాయుడు శనివారం పరిశీలించారు. ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల్లోని వివిధ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నడుస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను వరుసగా ఆయన సందర్శించారు. ఎల్కతుర్తి క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎల్కతుర్తి, ఆరెపల్లి, బావుపేట గ్రామాలకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరిస్తున్న రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల పనితీరును ఆయన పరిశీలించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ సహా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి నామినేషన్లకు సంబంధించిన సామగ్రిని తనిఖీ చేశారు. తరువాత భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ములుకనూరు, కొత్తపల్లి, సాయి నగర్ గ్రామాలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ పరిస్థితిని పరిశీలించారు. అలాగే భీమదేవరపల్లి క్లస్టర్ పరిధిలోని భీమదేవరపల్లి, విశ్వనాథ కాలనీ, కొప్పూరు గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాల నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను కూడా పర్యవేక్షించారు. ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన పరిశీలకులు, తొలి రెండు రోజుల్లో వచ్చిన నామినేషన్ల సంఖ్య, వివరాలను ఎంపీడీవోలతో సవివరంగా విచారించారు. మొత్తం మీద నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లపై తాము సంతృప్తిగా ఉన్నట్లు



వెల్లడించారు. ఈ పరిశీలనలో ఎంపీడీవోలు విజయ్‌కుమార్, వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

చిట్యాల, నవంబర్ 29 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ చల్లగరిగ ప్రభుత్వ పాఠశాలలో బాల్యవిహాల నిర్మూలనపై తెలంగాణ సాంస్కృతిక విభాగాల సమన్వయంతో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపినట్లైతే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వం కల్పించిన టోల్ ఫ్రీ నెంబర్లు 1098, 181,1930 వినియోగించుకోవాలన్నారు. బాల్యంలో చదువుకోవాల్సిన విద్యార్థులు పనులకు, పెళ్లిళ్లకు ఆసక్తి చూపకూడదని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డి సి పి యు సోషల్





కుమార్, డి హెచ్ ఈ డబ్ల్యూ మమత, తెలంగాణ సాంస్కృతిక సారథి ఎర్రన్న బృందం, సహాయ ఎన్జీవో, ప్రభు, లత, కోమల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ, జూకల్ ఉన్నత పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రూప శ్రీ, యోగానంద భాస్కర్, రామకృష్ణ, ఖలీల్, స్వప్న, కంచర్ల శ్యామల, తదితరులు పాల్గొన్నారు.






## వ్యాస ఆవాసం విద్యార్థులకు చట్టాలపై అవగాహన

### ఇండియన్ బ్యాంకు సహకారంతో కంప్యూటర్ ప్రింటర్ బహుకరణ

వరంగల్ లీగల్: నవంబర్ 29: మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హనుమకొండ, వరంగల్ ఆధ్వర్యంలో శ్రీ వ్యాస ఆవాసం విద్యార్థులకు శనివారం చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కాజీపేట ఇండియన్ బ్యాంక్ సహకారంతో శ్రీ వ్యాస ఆవాసం విద్యార్థుల కొరకు జిల్లా న్యాయ సేవా సంస్థలచే కంప్యూటర్,ప్రింటర్ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ,వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు డాక్టర్ కే పట్టాభిరామరావు, విబి నిర్మల గీతంబ, వరంగల్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి క్షేమదేశ్ పాండే,వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవా సంస్థల కార్యదర్శులు సాయికుమార్, ఉషా క్రాంతి, బ్యాంకు సిబ్బంది, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఔషధ వైద్య సేవలో 42 సంవత్సరాల అలుపెరుగని మహర్షి పద్మజదేవి



### తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్

### సిఎంఎస్ లో ఘనంగా పద్మజ దేవి పదవి విరమణ మహోత్సవం

### పాల్గొన్న సూపరింటెండెంట్, సిబ్బంది

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 29 మేజర్ న్యూస్: ఔషధ వైద్య సేవలో అలుపెరుగని మహర్షి లా 43 సంవత్సరాల తన అమూల్యమైన సేవలు అందించిన పద్మజ దేవి సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర ఫార్మసి ఆఫీసర్ అధ్యక్షులు బి సుదర్శన్ గౌడ్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రి సమీపంలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్ లో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ పద్మజదేవి–సుబ్రహ్మణ్యం పదవి విరమణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, జిల్లాలోని ఫార్మసీ ఆఫీసర్స్ , వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పదవి విరమణ సందర్భంగా మాట్లాడుతూ.. అతి చిన్న వయసులో ఉద్యోగాన్ని పొంది 43 సంవత్సరాలు ఫార్మసీ ఆఫీసర్గా పద్మజ దేవి అమూల్యమైన సేవలు అందించారని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మొదటిసారిగా పదమి విరమణ పొందిన వ్యక్తి పద్మజదేవిగా తెలిపారు. పదవి విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతో



షాలతో ఉండాలని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ప్రధాన ఆసుపత్రి అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం,ఫార్మసీ ఆఫీసర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్, జిల్లా అధ్యక్షుడు సదయ్య, ఏడి యాదగిరి, ఆఫీస్ సూపరిండెంట్ సమ్మయ్య, పాషా, హబీబ్ , ఆర్ ఎం ఓ రాజేష్, ఫార్మసిస్ట్ ఆఫీసర్ సదయ్య, రఘుపతి స్వప్న, పున్నం, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న కోతుల బెడద

### నల్లబెల్లి లక్ష్మి అనే మహిళ ఇంట్లో దూరి నాన యాగి విత్తనం నాటిన నుండి పంట అమ్ముకునే వరకు రైతల తిప్పలు ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు, ప్రజలు

మల్హార్, నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లో ప్రజలను, రైతులను కోతులు హడలెత్తిస్తున్నాయి. నిత్యం గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజల పై దాడి చేసి గాయపర్చడమే కాకుండా ఇంట్లోకి చొరబడి నిత్యావసర వస్తువులను ద్వసం చేస్తు నాన యాగి చేస్తున్నా యి. కాగా శనివారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నల్లబెల్లి లక్ష్మి దినసరి కూలీ రోజు వారిలాగే కూలి పనికి వెళ్లింది. శనివారం మద్యాహ్నం కోతుల మంద



ఇంట్లో దూరి 50 కేజిల బియ్యం, నూనే, పప్పులతో పాటు తదితర ఆహార వస్తువులు, టివి, కరెంట్, మీటర్ తదితర వస్తువులను ద్వసం చేసి చిందర వందర చేసి నాశనం చేశాయని దీంతో సుమారు రూ 15 వేల రూపాయల నష్టం వాటిల్లిందని లక్ష్మి కన్నీటి పర్యంతం అయింది. రెక్కాడితేనే డొక్క నిండే తనకు ఉండేందుకు ఇళ్లు కూడా లేని దుస్థితి ఉందని కూలీ నాలీ చేసి జీవనం సాగిస్తున్న తనకు దుర్భర పరిస్థితి నెలకొందని తమను ప్రభుత్వం, అధికారులు ఆదుకుని న్యాయం చేసి కోతుల నివారణకు చర్యలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇదిలా ఉండగా రైతులు పండించిన పంట అమ్మేందుకు కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరి ధాన్యం రాశుల వద్ద రైతులు కోతుల బెడద తో అయోమయానికి గురౌతున్నారు. ఆరుగాలం కష్టపడి చీడపిడల నివారణ కు వేలాది పెట్టుబడులు పెట్టి రేయింబవల్లు కాపాల కాసి పండించిన పంటను చివరికి అమ్ముకోవడానికి వస్తే కొనుగోలు కేంద్రాల్లో సైతం కోతుల బెడదకు కాపాల కాయాల్సిన దుస్థితి నెలకొందని రైతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల దాడిలో పదుల సంఖ్యలో పలువురు గాయపడి పిహెచ్ సి లో వైద్యం చేసుకున్న సంఘటనలు సైతం కోకొల్లలుగా ఉన్నాయి. ఇప్పటికైన అధికారులు కోతుల బెడద నివారణ కు చర్యలు తీసుకోవాలని తాడిచెర్ల గ్రామానికి చెందిన ప్రజలు, రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగరాలి

## – డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్ నవంబర్ 29: మేజర్ న్యూస్ (సూర్య) స్థానిక సంస్థల్లో భారస బలరపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం బలంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.డోర్నకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే ప్రతి గ్రామంలో భారస అభ్యర్థులు విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఆరు గ్యారంటీలు అమలు పరిచేందుకు మన పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు.స్థానిక ఎన్నికల్లో డోర్నకల్ మండలంలోని ఒక్క గ్రామ పంచాయతీ కుడా చేయి జారిపోకుండా ఉండేందుకు





కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ఆ పార్టీ నాయకులను నిలదీయాలని కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు.పార్టీ అవకాశం ఇచ్చిన అభ్యర్థులను అందరూ సమిష్టిగా ఉండి గెలిపించి తీసుకోనిరావాలని మండల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కత్తెరసాల విద్యాసాగర్ ధర్మసోత్ బాలునాయక్,చేరెడ్డి బిక్షంరెడ్డి,పాండు నాయక్ రాయల వెంకటేశ్వర్లు అంజయ్య, మన్మధరావుబోయినపల్లి వెంకన్న, కృష్ణయ్య,యశోదర్ జైన్,ఫోటు జనార్ధన్,రాంబాబు కొత్త రాంబాబు,చంటి,మధు వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# చికిత్స కు డబ్బులు లేక మృతి చెందిన పెన్షనర్ కంకల బీరయ్య

## – రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ
## – బీరయ్య మృతి పట్ల సంతాపం



కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల పెనుగొండకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కంకల బీరయ్య అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సకు డబ్బులు లేక శనివారం హైదరాబాదులో మృతి చెందినట్లు రేవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా బద్రి నారాయణ మాట్లాడుతూ..2024 మార్చి నుండి నేటి వరకు 20 మాసాలు దాటినప్పటి కీ ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు రాలేదని, ఇది చాలా దురదృష్టకరం అని,నేటికి 28 మంది పెన్షనర్లు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పెన్షనర్లు మృతి చెందుతున్నారని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలే అని పేర్కొన్నారు.పెన్షనర్స్ కు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంకా అనేక మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు అనారోగ్యంతో మంచం పట్టారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన నగదు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా తొలుత బీరయ్య మృతి పట్ల రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ నేతృత్వంలో నివాళుల ర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్, గౌరవ అధ్యక్షులు గోవర్ధన్,మురళీధర్ స్వామి,యోగేశ్వర రావు, పల్ల వెంకన్న,గుదే చంద్రమౌళి,సుంకర వెంకటేశ్వర్లు,పద్మావతి, నిరంజన్ రెడ్డి తోపాటు జిల్లాలోని పెన్షనర్స్ అందరూ పాల్గొని పెన్షనర్ బీరయ్య మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ



కేసముద్రం,నవంబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల యందు శనివారం పీఎం శ్రీ పాఠశాల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా కార్యక్రమానికి కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ కె.హర్షిత, పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి మండలంలో 11 సెంటర్ లలో అభ్యర్థుల నామినేషన్ పత్రాల స్వీకరణ

## - జడ్పీ సీఈవో పురుషోత్తం

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 29.మండలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఆర్ఓ లకు,ఏ ఆర్ఓ లకు పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో దీపిక అధ్యక్షతన మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ సీఈవో పురుషోత్తం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు రెండో విడత పోలింగ్ లో భాగంగా డిసెంబర్ 14న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్,వార్డు మెంబెర్ల నామినేషన్ పత్రాలు నేటి నుండి డిసెంబర్ 2 తారీకు వరకు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని సిఈఓ తెలిపారు.మండల వ్యాప్తంగా పదకొండు గ్రామపంచాయతీలలో నామి నేషన్ పత్రాలు స్వీకరించడం జరుగుతు ందని తెలిపారు.బయ్యారం గ్రామపంచాయతీకి సంబం ధించిన ఒక సర్పంచ్,14 వార్డ్ మెంబర్లు నామినేషన్ పత్రాల స్వీకరణ బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్ఓ స్వీకరిస్తారు. అదేవిధంగా గౌరారం జిపి కి సంబంధించిన సర్పంచ్,10 వార్డ్ మెంబర్లు, గురిమెల్ల జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్లు నామినేషన్ పత్రాలు గౌరారం పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. ఇర్సులాపురం జిపిలో సర్పంచ్,10 వార్డ్ మెంబర్లు,కోట గడ్డ జిపి లో సర్పంచ్, 8 వార్డ్ మెంబర్లు నామినేషన్ పత్రాలు ఇస్లాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. కంబాలపల్లి జిపిలో సర్పంచ్,8 వార్డ్ మెంబర్లు, జగత్రావుపేట జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్లు,నారాయణపురం జిపి లో సర్పంచ్, 6 వార్డు మెంబర్లు,అల్లిగూడెం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు నామినేషన్ పత్రాలను కంబాలపల్లి పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు.కొత్తగూడెం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు,కోయగూడెం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు,కస్తూరి నగరం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు,కాచనపల్లి జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్లు కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారు.కొత్తపేట గ్రామపంచాయతీలో సర్పంచ్,14 వార్డ్ మెంబర్ల నామినేషన్ పత్రాలు కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. రామచంద్రాపురం జిపి లో సర్పంచ్, 10 వార్డ్ మెంబర్లు, తిమ్మాపురం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలను రామచంద్రాపురం పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. ఉప్పల పాడు జిపి లో సర్పంచ్,10 వార్డు మెంబర్లు,నర్సా తండా జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలు ఉప్పలపాడు పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. వెంకటాపురం జిపి లో సర్పంచ్,6 వార్డ్ మెంబర్లు, ఇసుకమేది జిపి లో సర్పంచ్,6 వార్డ్ మెంబర్లు, మిర్యాలపెంట జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్ల నామినేషన్ పత్రాలను వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. వెంకట్రాంపురం జిపి లో సర్పంచ్,10 వార్డ్ మెంబర్లు,బాలాజీ పేట జిపి లో సర్పంచ్,10 వార్డు మెంబర్లు,బాల్య తండా జిపి లో సర్పంచ్, 8 వార్డు మెంబర్లు,చర్లపల్లి జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల నామినేషన్ పత్రాలను వెంకట్రాంపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వీకరిస్తారు. సంతలాల్ పోడు తండ జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్ల,సింగారం జిపి లో సర్పంచ్,8 వార్డు మెంబర్ల,నామలపాడు జిపి లో సర్పంచ్,8 వార్డ్ మెంబర్ల,జగ్గు తండా జిపి లో సర్పంచ్, 10 వార్డ్ మెంబర్ల నామినేషన్ పత్రాలను బయ్యారం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని 29 గ్రామపంచాయతీ పరిధిలో 252 వార్డు మెంబర్లకు,29 సర్పంచులకు ఆయా సెంటర్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలు అందించాలని అభ్యర్థులను కోరారు.ఇతర వివరాల కోసం హెల్ప్ లైన్,కంట్రోల్ రూమ్ నెంబర్ నెంబర్ 91008171 08 ను సంప్రదించాలని జెడ్పి సీఈవో కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, ఎంపీఓ చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





# న్యూ డెమోక్రసీ పార్టీకి మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత రాజీనామా



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 29. బయ్యారం మండలంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత,కృష్ణ దంపతులు ఆ పార్టీకి రాజీనామా చేస్తు న్నట్లు ప్రకటించారు. శనివారం విలే కరులతో వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ వల్ల మా కుటుంబం అనేక ఆర్థిక నష్టాలకు గురి అయ్యామని,2013 సం,,లో బయ్యారం సర్పంచ్ గా పోటి చేసి న్యూడెమోక్రసీ పార్టీ నుంచి గెలుపొందినట్లు తెలిపారు.పార్టీ అభివృద్ధికి కృషి చేశామని, ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న మాకు సర్పంచ్ అభ్యర్థిగా జగ్గుతండ నుంచి బరిలోకి నిలిచేందుకు రమ్మని పిలిచి,ఇప్పుడు మాట మార్చి సర్పంచ్ అభ్యర్థికి వేరే అభ్యర్థిని సూచించామని న్యూ డెమోక్రసీ నాయకులు తెలిపారని ఇలా చెయ్యడం మమ్మల్ని తీవ్రంగా బాధించిందని దాని కారణంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు.తదుపరి ఏ పార్టీలో చేరేది ఆలోచించి తగు నిర్ణయం చేసి ప్రకటిస్తామని తమ అభిప్రాయాన్ని మీడియాకు తెలిపారు.కష్టపడి పనిచేసే వారికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో స్థానం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## భాజపాలో చేరిన మాజీ సర్పంచ్

# కాంగ్రెస్ పార్టీ నాయకులు



పాలకుర్తి నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈరవెన్ను గ్రామ మాజీ సర్పంచ్ ముస్కు నిర్మల- చంద్రబాబు తోపాటు శతాపురం దుబ్బ తండాకు చెందిన గుగులోతు రవీందర్ మరియు మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు ,భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ,జిల్లా నాయకులు దొంగరి మహేందర్ ల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సౌడ రమేష్ , రాష్ట్ర పార్టీ నాయకులు దశమంత్ రెడ్డి, కేవీఎల్ న్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ మరికొన్ని గ్రామాల నుండి కూడా పార్టీలో చేరడానికి నాయకుల సిద్ధంగా ఉన్నారని వారిని ఆహ్వానించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని,భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి తో పాటు, దేశ అభివృద్ధికి పాటుపడుతుందని, ఈ విషయం గ్రహించి ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకులను ప్రజాప్రతినిధులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతి గ్రామంలో వార్డు సభ్యులతో పాటు సర్పంచ్ లుగా పోటీ చేసి గెలుపొందాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవరాజు, సమ్మయ్య చారి, మాజీ ఎంపీటీసీ యాదగిరి, మాజీ ఎంపీటీసీ అనుముల ఎల్లయ్య, సుధాకర్, ఉప్పలయ్య,పోషయ్య పాల్గొన్నారు.

## క్రీడాకారులకు పండ్లు,గుడ్లు

# అందజేసిన పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ జూనియర్ బాలికల టోర్నమెంట్ లో పాల్గొనే వరంగల్ జిల్లా బాలికల జట్టు శిక్షణ తీసుకుంటున్న శిక్షణ శిబిరాన్ని ఈరోజు సందర్శించినట్లు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ వరంగల్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ మీడియా తెలిపారు. కరీమాబాద్ మున్నురుకాపు కమ్యునిటి హాల్ లో నిర్వహించిన కార్యక్రమ%శీ%లో క్రీడా కారిణులకు పండ్లు,గుడ్లను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డిసెంబర్ 2,3,4వ తేదీలలో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ జూనియర్ బాలికల టోర్నమెంట్ లో వరంగల్ జిల్లా బాలికల జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా విజయం సాధించాలని క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీమాబాద్ మున్నూరుకాపు సంగం పెద్దలను క్రీడాకారులకు అవసరం ఉన్న క్రీడా దుస్తులు, మ్యాట్ షూస్ అందజేయాలని కోరగా, కోరికను మన్నించి కరీమాబాదు మున్నూరుకాపు సంఘం పెద్దలు క్రీడాకారులకు క్రీడా దుస్తులు, మ్యాట్ షూస్ ఇతర వసతులు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కరీమాబాద్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు తోట రమేష్,ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్యామ్, ఉపాధ్యక్షులు బొల్లం ప్రతాప్,డివిజన్ అధ్యక్షులు కస్తూరి రాజు, కబడ్డీ బాలికల క్యాంప్ నిర్వహకులు, వరంగల్ జిల్లా కబడ్డీ సంఘం సహాయ కార్యదర్శి అక్తర్, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజు, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు శ్రావణ్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులను అభినందించిన కలెక్టర్

నర్సంపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ హంటర్ రోడ్ లోని తాళ్ల పద్మావతి స్కూల్లో జరుగుచున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు అన్ని విభాగాల్లో పాల్గొనట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్



తెలిపారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, సృజనాత్మక శక్తులను వెలిక ి తీయుటకు ఇవి ఎంత గానో ఉపయోగ పడతాయని జావేద్ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభను కన బరిచిన ఎగ్జిబిట్లను, ప్రదర్శించిన విద్యార్థులను, గైడ్ టీచర్లను జిల్లా కలెక్టర్ సత్య శారద,ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి, డిఈఓ రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ ఇతర సైన్స్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్



జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, గైడ్ టీచర్లు రఘుపతి రెడ్డి, శివరాజ్, కుమారస్వామి, రాజు, చాంద్ పాషా, మధు, హారిక, సుకన్య, రమ్య, అరుణ, ఆంజనేయులు పాల్గొన్నాట్లు జావేద్ తెలిపారు.

## ప్రతిభ కనపర్చిన దాట్ల విద్యార్థులు



దంతాలపల్లి,నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత దాట్ల విద్యార్థులలో సీనియర్ విభాగం ఎడ్యుక్వెస్ట్ టాక్ లో మోటం తిరుమలేష్, జూనియర్ విభాగం ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో వినుకొండ హరీష్ ప్రథమ స్థానాలు ఎల్టా తెలంగాణ శనివారం నిర్వహించిన మండల స్థాయి పోటీలో గెలుపొంది, జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన విధ్యార్థులను, గైడ్ టీచర్ కొంపెల్లి రామయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య ,ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా ఇట్టే లీలాదేవేందర్ రెడ్డి

### - కాంగ్రెస్ శ్రేణుల మధ్య నామినేషన్ దాఖలు



నెల్లికుదురునవంబర్ 29మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని కాచికల్ గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ జనరల్ మహిళా కావడంతో కాంగ్రెస్ అభ్యర్థిగా కాంగ్రెస్ మండలనేత ఇట్టే దేవేందర్ రెడ్డి సతీమణి లీలాను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శనివారం ఎర్రబెల్లి గూడెం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలతో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలను అధికారికిఅందజేశారు. అనతరంవారుమాట్లాడుతూ కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కాచికల్ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమనిఅన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలోనే ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్నామని, గత ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. అందుకు ప్రతిఫలంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానుల సంపూర్ణ సహకారంతో ఎన్నికల్లో అఖండ మెజారిటీ సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూగులోత్ శ్రీనివాస్ నాయక్, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ యాకూబ్,యువజన కాంగ్రెస్ మండల నేత గంజి ప్రవీణ్ రెడ్డి,మద్దెల యాదగిరి గౌడ్, నాయకులు గట్టుసుధాకర్ ,రాగిపెల్లిఎల్లగౌడ్,ఆనపురంకిష్టయ్య, యాకూబ్ రెడ్డి, సీతం మహేష్, తరాలసందీప్,గుంటుక రాములు,రాగిపెల్లి యాకయ్య,గణపురం ఉప్పలయ్య కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బరిలో ఉన్న ఆదరించి గెలిపించండి

### - గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

### - నామినేషన్ దాఖలు చేసిన సర్పంచ్ అభ్యర్థి చీరిక వసంత ఉపేందర్



మహబూబాబాద్ నవంబర్ 29మేజర్ న్యూస్ (సూర్య) కంబాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఓటరు దేవుళ్ళు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీరిక వసంత ఉపేందర్ రెడ్డి అన్నారు.



శనివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంబాలపల్లి గ్రామ అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ బలపరిచిన తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్, మహిళలకు వడ్డీ లేని రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గ్రామ ప్రజలు, ఓటర్లు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

# దీక్షా దివాస్ రోజును స్మరించుకున్న బీఆర్ఎస్

## పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న



చెన్నారావుపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య. చెన్నారావుపేట మండల పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ. దీక్షా దివాస్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన చారిత్రక రోజు, గల్లీ గల్లీని కదిలించి, ఢిల్లీని ఉరికించిన దీక్ష అని పేర్కొన్నారు.కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో.. అంటూ 2009, నవంబర్ 29న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ గారు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అని అన్నారు.తెలంగాణ గతిని మార్చిన దీక్ష దివాస్ నేటితో 16 సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని తెలిపారు.తెలంగాణ స్వరాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ,కేసీఆర్ గారి అద్భుత పోరాటా స్ఫూర్తిని స్మరించుకుందాం అని అన్నారు..ఈ కార్యక్రమంలో : సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య,సొసైటీ డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్,అనుముల కుమారస్వామి,కొండవీటి ప్రదీప్ కుమార్,మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, బానోత్ గణేష్, మాదారపు శ్రీనివాస్,మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్, మాజీ సర్పంచులు కుండే మల్లయ్య, హంస విజయరామరాజు,మండల నాయకులు ములుక సాంబయ్య కవి,గట్ల రాంబాబు, కిష్టయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య, మెడబోయిన కుమార స్వామి, మూడు రమేష్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి బోడ మురళి నాయక్,గుడిసెల సురేందర్,బాపూరావు, మహమ్మద్ బాసు, ధోని మనమ్మ,బాపు,యూత్ నాయకులు దాసరి రామ్ పటేల్, మురహరి వంశి, గట్టు విష్ణు,పాలకుర్తి వెంకన్న,సూరయ్య, వీరస్వామి, చిరంజీవి మాదారపు,నరసయ్య,మంద చిన్ను, నవీన్, మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మండల కమిటీ సభ్యులు,మాజీ వార్డ్ మెంబర్లు,మండల నాయకులు,అన్ని గ్రామా పార్టీ అధ్యక్షులు.గ్రామ పార్టీ నాయకులు.కార్యకర్తలు. పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ దీక్షా దివాస్ కార్యక్రమం

పాలకుర్తి నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) కేసీఆర్ దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేసీఆర్ చిత్రాపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలాభిషేకం చేసి ఉద్యమకారులకు శాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష తోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది.కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు.కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం తెచుకున్నాం.కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందిందని,బిఆర్ఎస్ హయాంలో తెలంగాణను దేశంలోనే ముందు వరుసలో ఉంచారని ఆయన అన్నారు.రైతులకు రైతు బంధు, రైతు భీమా,ఆడపడుచులకు కళ్యాణాలక్ష్మి పథకం,వృద్ధులకు రెండు వేల పెన్షన్లు, 24 గంటల కరెంట్ అని అన్నారు.కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఆయన అన్నారు.సాగు త్రాగు నీరు గోస తీర్చిన మహానుభావుడు కేసీఆర్,అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ కృషి చేసారు.తాండలను గ్రామ పంచాయతీలగా తీర్చి దిద్దిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పార్టీ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి పార్టీ మండల యువజననాయకులు పాల్గొన్నారు.





## ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణా కార్యక్రమం

పాలకుర్తి నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణలో జరగబోయే రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణ కొరకు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి వేదవతి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణతో విధిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నికలను సజావుగా జరపాలని కోరారు సాధారణ ఎన్నికలలో పాలకుర్తి మండలంలో 52845 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారూ వారి కొరకు మూడవ విడత ఎన్నికలు నిర్వహించబడునని తెలిపారు 38 పోలింగ్ కేంద్రాలలో 336 పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేయడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనాథ్ రెడ్డి, సూపరెండెంట్ రవీందర్, మాస్టర్ ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## రావిరాల సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కడారి ప్రశాంతి



నెల్లికుదురు నవంబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రావిరాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కడారి ప్రశాంతి శనివారం పార్వతమ్మ గూడెం సెంటర్లో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని అభివృద్ధి కోసం ప్రజల కష్టాలు తీర్చడం కోసం మొదటి నుండి ముందు ఉన్నామని అన్నారు. వారి వెంట గ్రామస్తులు మాజీ సర్పంచ్ కడారి ఐలయ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## ముల్కనూర్ నామినేషన్ కేంద్రంను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు



భీమదేవరపల్లి, నవంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా పారదర్శకంగా నిర్వహించాలంటూ రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కె. శివ నాయుడు స్పష్టం చేశారు. శనివారం ముల్కనూర్ పంచాయతీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. నామినేషన్‌ల స్వీకరణ, పరిశీలనకు సంబంధించిన ఏర్పాట్లు, రికార్డులు, ప్రక్రియను శివ నాయుడు ప్రత్యక్షంగా పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి అనుమానాలు లేకుండా సజావుగా నామినేషన్లు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ ఉన్నారు.

## వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ పార్టీలో చేరిక



నర్సంపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన జక్కోజు కృష్ణ, కొండ్లె శ్రావణ్, మంద లోకేష్, త్రికోవెల గోవర్ధన్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో యువకులకు ఎక్కువ ప్రాధ్యానత కల్పిస్తూ,వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు.స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు.స్థానిక ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థుల గెలుపుకై సైనికుల్లా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి,సీనియర్ నాయకులు కొండ్లె రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత

# పాఠశాల ఇన్స్పైర్ ప్రాజెక్ట్ కూల్ ఐడియా టు హెల్ప్ లేబర్

### - గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు, విద్యార్థి కళ్లెపు సాత్విక్ లను అభినందించిన ఆర్జెడి,డీఈవో



చెన్నారావుపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య. మూడు రోజులపాటు వరంగల్ ఉర్సు గుట్ట లోని తాళ్ళ పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ సైన్స్ ఫెయిర్ లో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాజెక్ట్ కూల్ ఐడియా టు హెల్ప్ లేబర్ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ గైడ్ టీచర్ పిన్నింటి బాలాజీ రావు ,విద్యార్థి కళ్లెపు సాత్విక్ లను అభినందించారు. సర్టిఫికెట్ మెమెంటో ఇచ్చి సత్కరించారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టును మరింత మెరుగ్గా తీర్చిదిద్ది జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేలా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. 164 ప్రాజెక్టులకు గాను 16 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి.కర్రతో తయారు చేసిన బరువులు మోసే పరికరం మరియు బరువులను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తీసుకెళ్లే పరికరం విద్యార్థి సాత్విక్ గైడ్ టీచర్ బాలాజీ రావు సహకారంతో తయారు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో, చిన్న నిర్మాణ పనుల్లో, తోటల పనుల్లో ఈ పరికరాలు చాలా ఉపయోగపడుతాయి. నిర్మాణ స్థలంలో ఇటుకలు, రాళ్ళు, ఇసుక సంచులు లాంటి బరువులను ఒకేసారి సులభంగా తీసుకెళ్లవచ్చు.చేతులతో మోయడానికి కంటే శ్రమ తగ్గుతుంది. తక్కువ ఖర్చుతో తయారు చేయవచ్చు. పర్యావరణానికి హాని లేని పదార్థాలతో తయారీ చేయవచ్చు.తేలికగా కదిలించవచ్చు. గ్రామీణ ప్రాంతాలకు చాలా అనుకూలం.మానవ శరీరానికి తగిన రీతిలో బరువు విభజన అవుతుంది. కర్రతో తయారు చేసిన బరువులు మోయు పరికరం ద్వారా గ్రామాల్లో, పర్వత ప్రాంతాల్లో, నిర్మాణ పనుల్లో బరువును వెన్నుపై సమంగా వేసుకొని సులభంగా మోయవచ్చు. నిర్మాణ పనులలో సిమెంటు సంచులు,పెయింట్ బకెట్లు,ఇనుప గొట్టాలు, పైపులు మెట్లు ఉన్న భవనాలలో లేదా మెటీరియల్ లిఫ్ట్ లేని చోట ఈ పరికరంతో బరువు సులభంగా మోసుకెళ్లవచ్చు. వినూత్నంగా పరికరాలు తయారుచేసి రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు హెచ్ఎం తేజావత్ జయ, ఉపాధ్యాయులు అభినందించారు.



## అన్ని కాలాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించిన విజ్ డమ్ ప్రీ స్కూల్ విద్యార్థులు





నర్సంపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య):విజ్ డమ్ ప్రీస్కూల్ లో సీసన్స్ డే వేడుకలు ఘనంగా జరినట్లు చిన్నారులు వర్షాకాల విశిష్టతను, ఈ కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మనోహరంగా వినిపించారు. వర్షంలో తడిసిన యెడల వచ్చే వ్యాధుల గురించి చిన్నారులకు ఉపాధ్యాయులు వివరించారు. వేసవి కాల విశిష్టత గురించి మరి కొంతమంది విద్యార్థులు వివరించారు. ఎండలో తిరగడం వల్ల శరీరం డిహైడ్రేషన్ కు గురై మూర్చపోతారని చిన్నారులు వివరించారు. విద్యార్థులు అకారణంగా ఎండకు బయటికి వెళ్లడం వలన వడదెబ్బ తగులుతుందని ఉపాధ్యాయులు వివరించారు. కావున చిన్నారులు విధిగా మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరినీళు తీసుకోవాలని వారు వివరించారు. చలికాల విశిష్టతను,చలికాలంలో ధరించే దుస్తుల గురించి చిన్నారులు వేషాధారణలో వివరించడం జరిగింది. చలికాలంలో బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా శరీరానికి వ్యాజీలెన్ లేదా కొబ్బరి నూనెను కాళ్ళకు, చేతులకు విధిగా రాయాలని తద్వారా శరీరం ప్రకాశవంతంగా ఉంటుందని ఉపాధ్యాయులు వివరించారు. ఈ మూడు కాలాల ప్రాముఖ్యతను, ఉండే విధానాన్ని, ధరించే దుస్తులను, తీసుకొనే జాగ్రత్తలను పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, అకాడమిక్ అడ్వైజర్ నాజియ ఇక్బాల్ లు వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జి హారిక, ఉపాధ్యాయులు దివ్య, సరితారాణి, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, రవళి, సుజాత, రజనీ కుమారి, కళ్యాణి, శ్రీలత, భద్రయ్య, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దీక్ష చేపట్టిన చారిత్రక దినం దీక్ష దీవాస్



### - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమాని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దర్శన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఇది అని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం అని యావత్ తెలంగాణ ప్రజలని,తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను ఏకం చేసిన దీక్ష అని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుందని పెద్ది కొనియాడారు. 2009 నవంబర్ 29వ తేదీన అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి,స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసింది. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండ వర్గాల తెలంగాణ ప్రజలను ఏకం చేసింది. సమగ్ర భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చింది.కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి,మెప్పించి కులాలకు,మతాలకు అతీతంగా అందరినీ కలిపిన సందర్భం దీక్షా దివస్ ప్రత్యేక తెలంగాణ కళ కలగానే మిగిలిపోతుందేమో అన్న సమయంలో, అమరవీరుల నెత్తురుతో వారి త్యాగాలతో తెలంగాణ నేల తడిసి ముద్దవుతున్న సమయంలో ఎత్తిన జెండా విడవకుండా, పదవులను గడ్డి పోచాల్లా విసురుతూ తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర నినాదం ఇంకా బలంగానే ఉందని అనేకసార్లు నిరూపించి త్యాగాలకు త్రోవ్వచూపిన తీరు చరిత్ర పుటల్లో చిరకాలం పదిలంగా ఉంటుందని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్,పట్టణ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,జిల్లా నాయకులు, మాజీ కాన్సిలర్లు,పట్టణ కమిటీ బాధ్యులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు,మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిటీ బాధ్యులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈరవెన్ను సిపిఎం సర్పంచ్ అభ్యర్థిగా తాటికాయల జానీ



పాలకుర్తి నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశం జరిగినది. ఈ సమావేశం నకు కొంతం సాయిలు అధ్యక్షతన వహించగా సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక ఎన్నికలపై సమీక్షిస్తూ మాట్లాడారు. సమావేశంలో సిపిఎం ఇరవెన్ను గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాటికాయల నానిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇరవెన్ను గ్రామములో మొట్టమొదటిసారిగా సిపిఎం పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా పోటీకి నిలబెడుతున్నందున పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యతతో కృషిచేసి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఇట్టి సమావేశంలో పార్టీ గ్రామ కార్యదర్శి ఎదునూరి మదార్ ,మాసంపల్లి నాగయ్య, పార్టీ సభ్యులు మహమ్మద్ అఖిల్ పాష ,తాటికాయల అనిల్, దేవా, కొంతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

# ఏషియన్ పెయింట్స్ అనుభవాత్మక స్టోర్లు ప్రారంభం




వరంగల్ ,నవంబర్ 29, గృహ అలంకరణ రంగంలో వేగంగా మారుతున్న వినియోగదారుల అభిరుచులను ముందుగానే అంచనా వేసి, పెయింట్ వ్యాపారాన్ని కొత్త దశకు తీసుకెళ్లే వ్యూహంతో ఏషియన్ పెయింట్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అనుభవాత్మక స్టోర్లను ప్రారంభించింది. రెండు రాష్ట్రాల్లో ఇరవై ఎనిమిది కొత్త కేంద్రాలు ఏర్పాటు చేసి, సంప్రదాయ రిటైల్ నిర్వహణ నుంచి అనుభవం ఆధారిత విక్రయ విధానానికి మారుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ స్టోర్ల కాన్సెప్ట్‌ను గమనిస్తే, కేవలం ఉత్పత్తుల ప్రదర్శనకే కాకుండా వినియోగదారుడు స్వయంగా రంగులు, టెక్స్చర్లు, వాల్‌పేపర్లు చూసి నిర్ణయం తీసుకునేలా రూపకల్పన చేశారు. టచ్–అండ్–ఫీల్ విధానం ద్వారా కొనుగోలు ప్రక్రియలో సందేహాలను తగ్గించి, నమ్మకాన్ని పెంపొందించడమే ఈ వ్యూహంలోని ప్రధాన లక్ష్యంగా భావించవచ్చు. ప్రీమియం గృహ అలంకరణ ఉత్పత్తులపై డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, మెట్రో నగరాల్లో మాత్రమే కాకుండా చిన్న పట్టణాల్లోనూ ఇలాంటి స్టోర్లను ప్రారంభించడం వ్యాపార పరంగా కీలక నిర్ణయంగా కనిపిస్తోంది. సిద్ధిపేట, బోధన్, భైంసా, అల్వాల్, నెల్లూరు, తణుకు, మార్టూరు, విశాఖపట్నం, విజయనగరం వంటి ప్రాంతాల్లో విస్తరణ ఈ దిశగా తీసుకున్న ముందడుగుగా విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అనుభవ కేంద్రాల్లో నిపుణుల మార్గనిర్దేశం, ఆధునిక దృశ్య సాంకేతికత ద్వారా గదుల రూపకల్పనను ముందుగా చూపించే సదుపాయం ఉండటం సేవలకు అదనపు విలువను జోడిస్తోంది. దీని ద్వారా కంపెనీ ఉత్పత్తి విక్రయానికి పరిమితం కాకుండా, పూర్తి స్థాయి గృహ అలంకరణ భాగస్వామిగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు స్పష్టమవుతోంది. మొత్తం మీద, ఏషియన్ పెయింట్స్ చేపట్టిన ఈ అనుభవాత్మక స్టోర్ల విస్తరణ వ్యూహం మార్కెట్ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు, బ్రాండ్ గుర్తింపును మరింత బలపరిచేందుకు ఉపయోగపడే చర్యగా భావించవచ్చు. వినియోగదారుడి అభిరుచిని కేంద్రంగా పెట్టిన ఈ మార్పు గృహ అలంకరణ రంగంలో కొత్త పోటీ ప్రమాణాలను నెలకొల్పే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## ఘనంగా శ్రీ కంఠమహేశ్వరునికి పూజలు



ఆత్మకూరు నవంబరు 29, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో కటాక్షపూర్, మహమ్మద్ గౌస్ పల్లి ఇరు గ్రామాల గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి ఆలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన రేణుక ఎల్లమ్మ , మైసమ్మ దేవాలయాలతో పాటు శ్రీ కంఠమహేశ్వర స్వామి పూజలు అట్టహాసంగా నిర్వహించి హెూమం జరిపించారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ దాత (పుట్ట నాగరాజు దేవిక దంపతులు గౌడ కుల పెద్దలు పుట్ట బుచ్చయ్య , మచ్చిక రవి,ముంజాల మల్లయ్య గౌడ్, శ్రీపతి దేవేందర్ గౌడ్ , గుజ్జెట్టి లెనిన్ గౌడ్ తో పాటు సభ్యులు ముంజల కుమారస్వామిగౌడ్ ,వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ ,మచ్చిక సాంబయ్య గౌడ్, బత్తిన మనోజ్ గౌడ్ , సునీల్ గౌడ్ , పుట్ట శ్రీనివాస్ గౌడ్ , మల్లయ్య గౌడ్ మచ్చిక పెద్ద రవి గౌడ్ , నరేశ్ గౌడ్, కృష్ణమూర్తి గౌడ్,పూజారి రాజేష్ గౌడ్, గుజ్జెట్టి సదయ్యా గౌడ్, కోలా కోటి గౌడ్, గుజ్జెట్టి పెద్ద రాజు గౌడ్, చిన్న రాజు గౌడ్, బిక్షపతి గౌడ్, మచ్చిక చక్రపాణి గౌడ్, పెరుమాండ్ల మ్యెగిళి గౌడ్, బత్తిని యాదగిరి గౌడ్, శ్రీపతి రమేశ్ గౌడ్ మచ్చిక బాబు గౌడ్ , సురేష్ గౌడ్ , యుగంధర్ గౌడ్, మేడిపల్లి బిక్షపతి గౌడ్, గాజర్ల ఐలయ్య గౌడ్, ముంజాల లింగన్న గౌడ్, గుర్రపు బిక్షపతి గౌడ్ ,పూజారి రాజన్న గౌడ్, సుమన్ గౌడ్ , దామోదర్ గౌడ్, శ్రీపతి రాజు గౌడ్, పచ్చిబట్ల దుర్గయ్యా గౌడ్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక్క నామినేషన్‌తో ఏకగ్రీవ గెలుపు!

### – వీర్లగడ్డ తండా పాలకవర్గం ఏకగ్రీవం?



భీమదేవరపల్లి, నవంబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వీర్లగడ్డ తండా గ్రామ పంచాయితీలో సర్పంచ్ సహా మొత్తం పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సర్పం చ్‌గా గుగు లోతు పూర్ణిమ రాజు ఏకగ్రీ వంగా ఎన్నిక వగా, ఆరు వార్డు సభ్యులు కూడా ఏ ఒక్క ప్రతి ఘటన లేకుండా గెలుచు కున్నారు. వార్డుల వారీగా వివరాలు.. మొదటి వార్డు గుగులోతు హరిలాల్, రెండవ వార్డు రమేష్, మూడవ వార్డు బూలి, నాల్గవ వార్డు లావుడ్యా రంజిత్, ఐదవ వార్డు లలిత, ఆరవ వార్డు భానోత్ కిషన్ ఎన్నికయ్యారు. ప్రతి స్థానానికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలవడంతో అవి ఏకగ్రీవంగానే పూర్తయ్యాయి. కాగా ఈ ఎన్నికను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ప్రజల ఐక్యమత్యానికి ప్రతీకగా నిలిచిన ఈ ఏకగ్రీవ ఎన్నికల నేపథ్యంలో గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలను వేగవంతంగా అమలు చేయాలని తండా వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన అబ్దుల్ నగరం విద్యార్థి

### - ప్రశంసించిన అదనపు కలెక్టర్



తరిగొప్పుల నవంబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లాలో గత మూడు రోజులుగా నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ అబ్దుల్ నాగారం ఉన్నత పాఠశాల నుండి 7వ తరగతి విద్యార్థి చింతల జస్వంత్ జిల్లా స్థాయిలో జూనియర్స్ విభాగంలో రెండవ స్థానంలో నిలిచారు. తను తయారు చేసిన ఆరోగ్యము పరిశుభ్రత అనే విభాగంలో ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్ అనే ఎగ్జిబిట్ కి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశంసా పత్రము అందించారు ఇందుకుగాను విద్యార్థిని గైడ్ చేసిన పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు లిల్లీ మేరీ మేడంగ అడిషనల్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించరూ అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ అబ్దుల్ నాగారం పాఠశాల నుండి అత్యధికంగా 14 ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ప్రదర్శించినందుకు గాను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి) లిల్లీ మేరీ మేడం సుదర్శన్ బాబు ఖాదర్ పాషా ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన జస్వంత్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకట రెడ్డి సంతోష్ కుమార్ గారు, పైడి రాజు అభినందించారు.

## భూపతిపేట చెకపోస్ట్‌ను సందర్శించిన ఎస్పీ





గూడూరు నవంబరు 29మేజర్ న్యూస్ (సూర్య): శనివారం రోజున మండలంలోని భూపతి పేట గ్రామపంచాయతీ పరిధిలోని చెక్పోస్టును మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగేందుకు జిల్లా పోలీసులు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో జరిగే అక్రమ రవాణా నగదు పంపిణీ మద్యం సరఫరా వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు పోలీస్ సిబ్బంది డ్యూటీలో ఉంటూ, వాహనాలు – వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలను ముందుగానే నిరోధించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి గస్తీలు, సర్ప్రైజ్ చెకింగ్ నిరంతర పర్యవేక్షణ ను మరింత బలపరిచినట్టు ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తక్షణ చర్యలకు వెనుకాడబోమని ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే 100కు కానీ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిక



దేవరుప్పుల నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని లక్ష్మణ్ తండా కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అభివృద్ధి సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత తమను ఆకట్టుకుందని అందుకే ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నామని నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పార్టీ శ్రేణులు నూతనంగా పార్టీలో చేరిన కార్యకర్తలు చురుకుగా సమిష్టిగా కృషి చేయాలని ప్రజలకు చేరువగా సేవలందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దంజు మాజీ సర్పంచ్ వీరేష్ మీట్యా సోమన్న వీరన్న సంతోష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోటా పోటీగా నామినేషన్ దాఖలు

- నైనాల బిఆర్ఎస్ అభ్యర్థినిగా
- యాసం సంధ్య రమేష్
- సర్పంచ్,10 వార్డ్ సభ్యులకు నామినేషన్లు..
- శ్రీరామగిరి బిఆర్ఎస్ అభ్యర్థి గా 'మద్దెల రమేష్'





నెల్లికుదురు నవంబర్ 29 మేజర్ న్యూస్(న్యూస్)మండలంలోని నైనాలభారత రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థినిగా బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ సతీమణి సంధ్య ను పార్టీ ప్రకటించగా శనివారం సర్పంచ్ అభ్యర్థి సంధ్య తోపాటు 10వార్డ్ లకు అభ్యర్థులు వార్డ్ సభ్యులు కోసం నామినేషన్ సమర్పించారు.

వార్డుల వారిగా అభ్యర్థులు. 1వ వార్డ్ ఆకుల యాకయ్య,2..గిరిశెట్టి అరుణ, ఏర్పుల సరిత,3..శివార్ల ఎలేంద్ర,4..యాసం వెంకటేశ్వర్లు,5..బొడ్డు విజయ్,6..ఆకుల వెంకటేష్,7..ఆకుల జ్యోతి,8.. ఏర్పుల శృతి,9..నారాబోయిన రమా,10వార్డ్ అభ్యర్థి గా పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ నామినేషన్ దాఖాలు చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్,ఆవుల సాయిమల్లు, దండేంపల్లి వెంకట సాయిలు, బత్తిని అజయ్ తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



శ్రీరామగిరి బి ఆర్ ఎస్ అభ్యర్థి గా మద్దెల రమేష్ భారత రాష్ట్ర సమితి బలపరిచిన శ్రీరామగిరి సర్పంచ్ అభ్యర్థి గా రమేష్ ను పార్టీ ఏకగ్రీవం చేయగా తన శ్రేణులతో కలసి మునిగలవీడు నామినేషన్ కేంద్రంలో శనివారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు డోనికేని శ్రీనివాస్,కళాధర్ రాజు,ఎడ్ల మహేష్ తోపాటు నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం బట్టి, రాష్ట్ర మంత్రులతో ఆశీర్వాదం

- జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి
- పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు






దేవరుప్పుల నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా నూతన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎంపికైన లకావత్ ధన్వంతి – పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ దంపతులు శనివారం హైదరాబాదులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఎంతో నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారు జనగామ డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ దంప తులను అభినందించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులను అందరిని కలుపుకొని వెళ్ళాలని, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కార్యాచరణ తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేసి వారిని ఆశీర్వదించారు.

## విద్యుత్ ఘాతానికి లోనై దుక్కిటేద్దు మృతి

- బోరున విలపిస్తున్న యజమాని రైతు



నెల్లికుదురు నవంబర్ 29 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని బంజర గ్రామానికి చెందిన బోడ వెంకన్న రైతుకిచెందిన దుక్కిటేద్దు మేత మేస్తున్న క్రమంలో చెట్లలోని విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వ్యవసాయంలో భాగమైన ఎద్దు మృతితో రైతు శోక సముద్రంలో మునిగిపోయారు. అనంతరం రైతువెంకన్న మాట్లాడుతూ సంఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. సుమారు 70 వేల విలువగల ఎద్దు మృతి చెందడంతమకు తిరని లోటని విలపించారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫేయిర్ లో ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు



పాలకుర్తి నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు జనగామ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలను గెలుచు కున్నారు.ఈ పోటీలలో పాల్గొన్న, ఏ.కీర్తి ఎనిమిదవ తరగతి, వి.హర్షిత ఎనిమిదవ తరగతి, ప్రథమ బహుమతి, కే శరణ్య తొమ్మిదవ తరగతి ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరి చినందుకు అదనపు కలెక్టర్ పింకుష్ గోయల్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ఎలిజిబెత్ తెలి పారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ టీచర్ వంశీ, రజిత,హరి,బావని పాల్గొన్నారు.

## భారీ ర్యాలీలతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు

- 21 గ్రామ పంచాయితీల పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి , మండల అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్





లింగాలఘణపురం నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులతో లింగాలఘణపురం, వడిచర్ల, నవాబుపేట, వనపర్తి, నెల్లుట్ల గ్రామం మరియు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీ గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లూరు శివకుమార్ వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమరాజు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, వంగ నవీన్,ఆయా గ్రామాల పార్టీ ప్రతినిధులు, వార్డు సభ్యుల అభ్యర్థులు పాల్గొన్నారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి అధ్యక్షురాలు







జనగామ టౌన్ నవంబర్ 29మేజర్ న్యూస్ సూర్య: జనగామ కాంగ్రెస్ డిసిసి అధ్యక్షురాలుగా ఎన్నికైన లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ దంపతులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉమ్మడి వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ధన్యవాదాలు తెలిపారు.

## నెల్లుట్ల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నల్ల రాహుల్ నామినేషన్ దాఖలు

### - నెల్లుట్ల గ్రామన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా - ఆశీర్వదించండి



లింగాలఘణపురం నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామానికి చెందిన నల్ల రాహుల్ యువ నాయకుడు నెల్లుట్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్నో సేవలు అందించాడు.పార్టీకి అనునిత్యం ప్రజా సమస్యపై ఎప్పుడు తన వంతుగా ప్రశ్నిస్తూనే ప్రశ్నించే గొంతుగా నెల్లుట్ల గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ యువతకు ఆదర్శప్రాయంగా నిలవడం జరిగింది.అదేవిధంగా పవిత్రమైన న్యాయ వ్యవస్థలో న్యాయవాదిగా కొనసాగుతున్నారు.నెల్లుట్ల గ్రామ యువత మరియు నెల్లుట్ల గ్రామ ప్రజలు ఇలాంటి యువ నాయకులను ఎన్నుకోవాలని గ్రామ అభివృద్ధికి పాల్పడాలని కోరుకుంటున్నారు.పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అందరితో కల్మషం లేకుండా ప్రేమ పూర్వకంగా వివరించే ఇలాంటి యువ నాయకులను ఎన్నుకోవాలని గ్రామ ప్రజలు భావిస్తున్నారు.

## కోబల్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా భూక్య సునీత నాగరాజు నామినేషన్



గూడూరు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య ): శనివారం రోజున మండలంలోని కోబల్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బారాస పార్టీ తరఫున భూక్య సునీత నాగరాజు నామినేషన్ వేశారు ఈ కార్యక్రమానికి భూక్య సునీత నాగరాజుకు మద్దతిస్తూ గ్రామంలోని ప్రజలందరూ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

### - ఎన్నికల జిల్లా సహాయ అధికారి, స్థానిక ఎంపీడీవో మేనక పొడేల్





దేవరుప్పుల నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదని ఎన్నికల జిల్లా సహాయ అధికారి ఎంపీడీవో మేనక పొడేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ ఆఫీసర్ల ఒక శిక్షణ కార్యక్రమంలో ఆమే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలింగ్ రోజు చేపట్టాల్సిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో ప్రతి అంశాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు ఇచ్చే ఫారాలు,నివేదికలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి ప్రతీ విషయంలో చాలా జాగ్రత్త వహించాలని తెలిపారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ రోజు జాగ్రత్తగా సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆడెపు అండాలు ఎంఈవో కళావతి ఆర్.పి లుగా పొదల వెంకన్న ఆంజనేయులు అశోక్ తిరుపతి రెడ్డి గోవర్ధన్ రెడ్డి దరావత్ వెంకన్న దరావత్ కీమా నాయక్ సుహాసిని తదితర అధికారులు పాల్గొన్నారు.

## గూడూరు సర్పంచ్ అభ్యర్థిగా వాంకుడోత్ లక్ష్మీ కటార్ సింగ్ నామినేషన్





గూడూరు నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య ): శనివారం రోజున గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వాంకుడోతు లక్ష్మి కటార్ సింగ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల బారాస పార్టీ నాయకులు నూకల సురేందర్, చిదురు వెంకన్న, ఎండి రహీం పాషా, కాల్సాని వేణు, బోడ ఎల్లయ్య, భూక్య సురేష్, పాల్గొన్నారు.

## కుందారం సర్పంచ్ ఎన్నికల బరిలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కుక్కట్ల రాజు నామినేషన్ దాఖలు

### - గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా ఆశీర్వదించండి





లింగాలఘణపురం నవంబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : కుందారం గ్రామ సర్పంచ్ బీసీ జనరల్ రిజర్వు చేయబడిన స్థానం నుండి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కుక్కట్లా రాజు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో సర్పంచ్ అభ్యర్థి కుక్కాట్ల రాజు మాట్లాడుతూ, అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆశీస్సులతో కుందారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే కుందారం గ్రామాభివృద్ధికి నిస్వార్థంతో కూడిన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, వంగ నాగరాజు,సుమలత,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కే మధుకర్ బాబు



గూడూరు నవంబర్ 29 మేజర్ న్యూస్( సూర్య): మహబూబాబాద్ జిల్లా గ్రామ పంచాయతీల ఎన్నికల పరిశీలకులు కే మధుకర్ బాబు శని వారం రోజున మండ లంలోని ఎన్నికల నామి నేషన్ కేంద్రాలను పరి శీలించి నామినేషన్ కేంద్రాల్లో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ జినుగు.మరియన్న, శ్రీమాననారాయణరెడ్డి, మండల అభివృద్ధి అధికార్లు, సీఐ సూర్యప్రకాష్ సంబంధిత అధికారులుపాల్గొన్నారు.